ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 24, జనవరి 2024 16 పేజీలు

## ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



9వ పేజీలో...



2 లో..

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా.. తీర్చిదిద్దాలి

అన్ని విభాగాల్లో మోడల్‌గా ఉండేలా అధికారులు కృషి చేయాలి

వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలోనూ నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

కార్పొరేషన్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, అధికారులతో నగర అభివృద్ధిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని సానిటేషన్,



2 లో..

# కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 22 మంది మున్సిపల్ కౌన్సిలర్లు

కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త :

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మా నానికి తెర లేపారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిశారు. గతంలో కూడా చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కౌన్సిలర్లు సిద్ధం అవగా మాజీ ఎమ్మెల్యే వనమా ఆదేశాలతో వారు అవిశ్వాస తీర్మానం పెట్టలేక పోయారు. కానీ ఇప్పుడు కూడా అలానే జరుగుతుండటంతో ఆమె చైర్మ న్‌గా కొనసాగడం ఇష్టంలేక 22 మంది కౌన్సిలర్లు వ్యతిరేకతకు తెరలేపారు.**

వార్డుల్లో జరుగుతున్న అవకతవకలు, అభివృద్ధి పనుల గురించి చెప్పడం లేదని, ఎజెండాపై తీర్మానించడం లేదని కౌన్సిలర్లు పేర్కొన్నారు. అలాగే ఆమె ఇష్టానుసారంగా చేస్తున్నారన్నారు. తాము నామమాత్రంగానే ఉంటున్నామని, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పార్టీ అధిష్టానం ఏమీ లేదని, బీఆర్ఎస్ పార్టీ తరపునే అవిశ్వాస తీర్మానం పెడుతున్నామని స్పష్టం చేశారు. చైర్‌పర్స న్ ఆగడాలు తట్టుకోలేక పోతున్నామని, తమ వార్డుల్లో పనులు జరిగినా తెలియకుండానే అమలు చేస్తున్నారన్నారు. గతంలో అనేక పనుల విషయాల్లో కమీషన్లు, అవకతవకలు జరిగాయని,



# అంతా.. మేం చూసుకుంటాం

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

కలెక్టర్ ఆదేశించినా ఆగని అక్రమ నిర్మాణాలు

అధికారులను మేనేజ్ చేస్తామంటూ చోటామోటా లీడర్లు బేరసారాలు

ఇదేందని అడిగిన వారికి బెదిరింపులు

అడ్డకత్తెరలో పోక చెక్కలా పంచాయతీ సిబ్బంది పరిస్థితి

కలెక్టర్ మేడం జర చూడండి

చుంచుపల్లి, జనవరి 23 - ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వివాదాస్పద భూముల్లో జరుగుతున్న నిర్మాణాలు ఆపాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. చుంచుపల్లి మండల తహసీల్దార్, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీ తమ సిబ్బందితో కలిసి 137/1, 137/3 నుంచి 137/9 వరకు ఉన్న 18 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణాలు జరుపుతున్న వారికి సోమ వారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కలెక్టర్ మాటల్ని సైతం పెడచెవిన పెట్టి అక్రమ నిర్మాణాలకు కొందరు చోటా మోటా నాయకులు అండగా నిలిచి పనులు చేపిస్తున్నారన్న

2 లో..



2వ పేజీలో...

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక



# బూటకపు భారత రాజ్యాంగాన్ని.. ధ్వంసం చేయండి

## -సీపీఐ(మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్

భద్రాచలం, ప్రభాతవార్త : భారత దోపిడీ పాలక వర్గాలకు ప్రత్యేకించి బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు శక్తులకు కొమ్ముకాస్తున్న బూటకపు భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయండి, నూతన ప్రజాస్వామిక రాజ్యాంగ నిర్మాణానికై ధైర్యంగా పోరాడండి, 74వ బూటకపు గణతంత్ర దిన వేడుకల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పిలుపునిస్తుందని ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దేశంలోని మావోయిస్టు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడానికి గత కొన్ని



2వ పేజీలో...

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్‌గా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్ర నగరంగా ఖమ్మంకు పేరు రావాలని, ఈ దిశగా కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల క్రింద రూ.113 కోట్ల 23 లక్షలతో 574 పనులు చేపటినట్లు, ఇందులో 488 పనులు పూర్తి కాగా 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ.24కోట్ల72లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. సుడా ద్వారా రూ.45కోట్ల7లక్షలతో 48 పనులు మంజూరు కాగా, 38 పనులు పూర్తి అయినట్లు, రూ.28కోట్ల89లక్షలు ఖర్చు చేయగా, ఇంకనూ రూ.5కోట్ల61లోలు చెల్లించాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా ఈ సంవత్సరం డిఎంఎఫ్టి కింద రూ.10 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.2కోట్లు, 15వ ఆర్థిక సంఘం టైడ్ ద్వారా రూ.3.70 కోట్లు 13 పనులకు మంజూరు కాగా, 3 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. గత 5 సంవత్సరాల్లో ట్యాక్సుల ద్వారా రూ.110.53 కోట్లు, అద్దెల ద్వారా రూ.3.78 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.5.10 కోట్లు, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అనుమతుల ద్వారా రూ.92.56 కోట్లు, ట్రేడ్ లైసెన్సుల ద్వారా రూ.3కోట్లు, పట్టణ ప్రగతి గ్రాంట్లు రూ.55 కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా రూ.122.84కోట్లు, నీటి పన్ను ద్వారా రూ.13.01 కొట్టు, మొత్తంగా రూ.405.82 కోట్ల రెవెన్యూ వచ్చినట్టు ఆయన అన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటివరకు రూ.1751 లోలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. 2020 నుండి 2023 వరకు సుడా ద్వారా 1155 అనుమతులు ఇవ్వగా, రూ.3301.84 లక్షలు వసూలు అయినట్లు ఆయన అన్నారు. నగర పాలక సంస్థలో 385 రెగ్యులర్ పోస్టులకు గాను 229 మంది పనిచేస్తున్నట్లు, 156 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 1013 మంది వివిధ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెలకు రూ.196.35 లక్షలు చెల్లిస్తున్నట్లు మంత్రి అన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి, నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చిన చోట, పట్టాలు పొందిన వారే ఉంటున్నారా, లేక అమ్మడం ఇతరత్రా జరిగిందా విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్పి భష్మి ఏఏ అవసరాలకు, ఎవరెవరికి ఎంత కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. లకారం, ఖానాపురం, మున్నేరు, ధాంసలాపురంల వద్ద బఫర్ జోన్ డిమార్కు చేసి, నిర్మాణాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత ఉందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్ రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్‌లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల దయవల్ల మంచి పొజిషన్ వచ్చిందని, ఈ పొజిషన్‌లో మనం చేసే కష్టం వల్ల మంచి పేరు రావాలని, మనకు సంతృప్తి కలగాలని, ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడాలని మంత్రి అన్నారు. అధికారులు స్వేచ్ఛగా, స్వతంత్రంగా, ఒత్తిడి లేకుండా పనిచేయాలని, నిబద్ధతతో నగర అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి ఖమ్మం నగరానికి మంచిపేరు తేవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షలో ఖమ్మం ఆర్డిఓ జి.గణేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం

**(మొదటి పేజీ తరువాయి..)**

రూల్స్, రెగ్యులేషన్ ప్రకారం తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలిసి విన్నవించామని, మా వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదు. మాకు చైర్‌పర్సన్ సహకరించం లేదు. ఇదేదో వ్యతిరేకం కాదు, రాజకీయం కూడా కాదు. మేమంతా ఏకాభిప్రాంతంతోనే నిర్ణయం తీసుకున్నాం. కలెక్టర్ స్పందించి వెంటనే నోటీసు ఇస్తామని చెప్పి హామీ ఇవ్వడం చాలా బాగుంది అన్నారు. అవిశ్వాస తీర్మానం చేసిన వారిలో కౌన్సిలర్లు బీమా శ్రీవల్లి, రావి మమత, మాదా సత్యవతి, తొంగరు రాజనళిని జయంతి, మోరె రూప, వనచర్ల విమల, కే.సుజాత, పల్లపు లక్ష్మణ్, బోయిన విజయకుమార్, పోలోజు సత్యనారాయణ చారీ, వై.శ్రీనివాస్‌రెడ్డి, నేరెళ్ల సమైక్య, అఫ్జల్ ఉన్నీసా బేగం, కాసుల ఉమారాణి, తంగెళ్ల లక్ష్మణ్, వేల్పుల దామోదర్, కంభంపాటి లీలారాణి, అంబుల వేణుగోపాల్, పులి గీత, ఎం.ఆమని తదితరులు ఉన్నారు.

## బూటకపు భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయండి

**(మొదటి పేజీ తరువాయి..)**

సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆపరేషన్ గ్రీన్ హాంట్ దాడులను ప్రభుత్వం మరింత తీవ్రతరం చేసిందని, ఆపరేషన్ ప్రహార్ పేరుతో మరింత అణచివేతకు గురిచేశారని, ఆదివాసీలపై డ్రోన్ దాడులను చేశారని, ఈ దాడుల్లో అమాయక ఆదివాసీల ప్రజలు తీవ్రంగా గాయపడ్డారని, భయభ్రాంతులకు గురయ్యారని, ఇప్పుడు కొత్తగా ఆపరేషన్ కగర్ పేరుతో బస్తర్ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ పారామిలటరీ బలగాలను ఎన్నడూ లేని విధంగా మొహరిస్తున్నారని, ఈ ఆపరేషన్ కగర్లో భాగంగా అభం శుభం తెలియని 6 నెలల పాప రాజ్యం చేతిలో హత్య చేయబడిందని పేర్కొన్నారు. జనవరి 16,20వ తేదీల్లో పోలీసు క్యాంపులపై జరిగిన కాల్పుల్లో వీరోచితంగా పోరాడి అమరులైన వీరికి మా విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని, వారి త్యాగాలు వృదా కావని, వారి ఆశయాన్ని తుదకంటూ కొనసాగిస్తామని శపదం చేస్తున్నామని పేర్కొన్నారు. ఫాసిస్టు ప్రభుత్వాల నిర్బంధ కాండకు (ఆపరేషన్ కగార్) అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతో ధర్మవరం పోలీసు ప్యాంపు, పామేడు క్యాంపు మీద దాడి చేశామని, ఈ దాడికి పూర్తి బాధ్యత కేంద్ర మంత్రి అమిత్‌షా, ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, రాష్ట్ర హోం మంత్రి విజయశర్మలదే అని, ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వాల నిర్బంధ కాండకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాల్సిందిగా కోరుతున్నామని పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

**కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలికి జరగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటుహక్కు నమోదుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలలో పట్టభద్రులైన వారు నమోదు చేసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 7486 మంది మాత్రమే ఓటుహక్కు నమోదు చేసు కున్నారని చెప్పారు. 2021 పట్టభద్రుల ఎన్నికల్లో 42,679 మంది ఓటు హక్కు కల్పిస్తున్నారని, ఓటుహక్కు నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవో కార్యా లయాల్లోను ధరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. సమావేశంలో అద నపు కలెక్టర్ రాంబాబు, డీపీఆర్‌వో శ్రీనివాస్, ఎన్నికల విభాగం తహ సీ ల్దార్ దారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ చేయాలి: కలెక్టర్

**కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీ మహిళలను రిజిస్ట్రేషన్ చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆల వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారంఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సమీక్షించారు. గర్భిణీలు నమోదు, అనీమియా, మాతా శిశు మరణాలు, వ్యాధి నిరోధక టీకాలు, టీబీ వ్యాధి నియంత్రణ చర్యలు తదితర అంశాలపై చర్చించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్లు తక్కువగా జరుగుతున్నాయంటే అందుకు పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. తక్కువ నమోదులు, ప్రసవాలు జరిగిన ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో శిరీష, వైద్యాధికారులు సుకృత, రాజ్‌కుమార్, రవిబాబు, కుమారస్వామి, చైతన్య, బాలాజీ, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## అంతా మేం చూసుకుంటాం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆరోపణలు వినిపిసునతన్నాయి. మేం అడిగినంత ఇస్తే అధికారులు రాకుండా చూసుకుంటామని అనరకమ నిర్మాణాల దగ్గర కూర్చొని మరీ పనులు చేయించడం, నోటీసులు ఇవ్వడానికి వెళ్లి పంచాయతీ సిబ్బందిపై దౌర్జన్యాలకు దిగుతూ వారిని బెదిరింపులకు సైతం పాల్పడటం విడ్డూరంగా ఉందన్న వాదనలు వినిపస్తున్నాయి..

**- ఆగని అక్రమ నిర్మాణాలు...**

నిర్మాణాలు ఆపాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశాలు జారీ చేసినా అక్రమ నిర్మాణమంటూ అధికారులు పెట్టిన ఫ్లెక్సీలు తొలగించి తిరిగి పనులు చేపిసునతన్నారు కొందరు బడా లీడర్లు. ఇదేంటని అడిగిన వారిని సైతం బెదిరింపులకు దిగుతూ నిర్మాణాలను దగ్గరుండి మరీ చేపడుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. కాగా బోర్డులు తొలగించి నిర్మాణాలు చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న పంచాయతీ అధికారులు మళ్లీ సదరు నిర్మాణ దారులకు నోటీసులు జారీ చేశారు.

**అడ్డకత్తెరలో పోక చెక్కలా పంచాయతీ సిబ్బంది పరిస్థితి...**

చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పంచాయతీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం పక్కన పెడితే కనీసం ఆ కట్టడాలపై నోలీసులు ఇవ్వడానికి కూడా పంచాయతీ సిబ్బంది ముందూ వెనుక ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కొత్తగూడెం ఖమ్మం రహదారిలో కోర్టు వివాదంలో ఉన్న భూమిలో నిర్మాణ దారులు దుర్భాషలాడుతూ దాడులు చేయబోయారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ విధులను ఎలా నిర్వహించాలో అర్థం కాక పంచాయతీ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. కలెక్టర్ పైఅధికారుల ఆదేశాల మేరకు 18 ఎకరాల భూమిలో నిర్మాణం చేపడుతున్న వారిపై, ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిలో కోర్టు వివాదంలో ఉన్న భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిన వారి వద్దకు నోటీసులు ఇవ్వబోగా పంచాయతీ సిబ్బందిని చోటా మోటా లీడర్లు, నిర్మాణం చేపడుతున్న వారికి భయభ్రాంతులకు గురి చేసే విధంగా వారిపై విరుచుకుపడుతూ మీరేం చేస్తారో చేసుకోండి మాకు రాజకీయ అండదండలు ఉన్నాయని, మంది మార్బలంతో జులుం ప్రదర్శిస్తూ పంచాయతీ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారు. ఈ క్రమంలో పంచాయతీ సిబ్బంది పరిస్థితి అటు రాజకీయ ఒత్తిడి, ఇటు అధికారుల ఆదేశాల అమలు మధ్యలో అడ్డకత్తెరలో పోక చెక్కలా మారింది.

**- కలెక్టర్ మేడం జర చూడండి...**

జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా విద్యానగర్‌లో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పి ఘర్షణ వాతావరణం ఏర్పడే పరిస్థితి ఉన్న నేపద్యంలో కోర్టు వివాదంలోని 18 ఎకరాల భూమిలో ప్రధాన రహదారిపై ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు ఆపేలా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కలెక్టర్‌ను కోరుతున్నారు. చోటామోటా లీడర్లు తాయిలాల కోసం అక్రమ నిర్మాణాలకు అండగా నిలబడుతున్నారని, వివాదంలో ఉన్న 18 ఎకరాలతో పాటు హైకోర్టు పరిధిలో ఉన్న అనుమతి లేని నిర్మాణాలతో పాటు వారికి అండగా నిలుసునతన్న చోటామోటా లీడర్లపై చర్యలు తీసుకొని విద్యానగర్ కాలనీలో పెరుగుతున్న నిర్మాణాలను హైకోర్టు ఆదేశాలు వెలువడే వరకు ఆపాలని మండల వాసులు కోరుతున్నారు.

## డీఆర్‌సీసీ నిర్మాణ పనులను పరిశీలించిన ఐటిడిఏ పీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలంలోని మనుబోతుల చెరువు నందు కొత్తగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ డీఆర్‌సీసీని ప్రాజెక్టు అధికారి, పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రతీక్‌జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఆర్ సీసీ షెడ్, వార్మి కంపోస్టు కట్టడాల వివరాలను పరిశీలించారు. పంచాయతీ సెక్రటరి సీ.హెచ్.శ్రీనివాస్‌ను ఈ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## జీసీసీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో

**-అకౌంటెండెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని జీసీసీ కార్యాలయాన్ని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఐఎఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాష్ బుక్, లైబిలిటీ, బిల్ ఓచర్‌లు పరిశీలించారు. పీవో తనిఖీ సమయాల్లో విధుల్లో లేని జీసీసీ అకౌంటెంట్ బీ.దీపూలాల్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఐటిడిఏ పీవో వెంట ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, జీసీసీ మేనేజర్ దావిద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరండి

## బీసీ రాష్ట్ర వయుజన అధ్యక్షులు వెంకటేష్

సత్తుపల్లి,జనవరి 23,(ప్రభాతవార్త):

బీసీలకు కల్పించాల్సిన రాజ్యాంగ హక్కులు భారతదేశంలో బీజేపీ ప్రభుత్వం కల్పించడంలో విఫలమైందని దీనికి నిరసనగా వచ్చేనెల 5,6 తేదీలలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీలు తరలి రావాలని యువజన విభాగం నీలం వెంకటేష్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించినట్లు సమావేశం వివరాలను వారు పత్రికలకు విడుదల చేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ 50 శాతం జనాభా కలిగిన బీసీ కులాలకు ప్రభుత్వం రాజ్యాంగ హక్కులు కల్పించడంలో విఫలమైందని వారు అన్నారు. బీసీలకు హక్కులు కల్పించాలని బీసీ సంఘం నాయకులు



ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో 106 సార్లు ధర్నాలు, పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాలు చేపట్టామని, 74 సార్లు ప్రధాన మంత్రితో చర్చలు జరిపామని, అయినా ఫలితం లభించలేదని, దీనికి నిరసనగా ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలని వెంకటేష్, శ్రీనివాస్‌లు కోరారు. బీసీలకు ప్రధాన మైనటువంటి డిమాండ్ లలో పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి చట్ట సభలో 50 శాతం రాయితీ కల్పించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి మాదిరిగా బీసీలకు సమాజిక రక్షణ కల్పించాలని, జనాభా లెక్కల్లో బీసీ కులాల వారిగా లెక్కలు సేకరించాలని, తదితర డిమాండ్స్‌తో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, ఖమ్మం టౌన్ అధ్యక్షులు గద్దె వెంకట రమణ, బీసీ సంఘం నాయకులు పిండిప్రోలు రామ్మూర్తి, ఖమ్మం జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షులు మహేష్, విద్యార్థి, మరియు యువజన, ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా సుభాష్ చంద్రబోష్ జయంతి వేడుకలు

సత్తుపల్లి,జనవరి 23,(ప్రభాతవార్త):

దేశ స్వాతంత్రం కోసం పోరాడి బ్రిటీష్‌వారిని దేశం నుండి తరిమికొట్టిన పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్ర బోష్ అని ఎమ్మెల్యే డా. రాఘుమయి దయానంద్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని రింగ్ సెంటర్‌లో సుభాష్ చంద్ర బోష్ విగ్రహానికి ఎమ్మెల్యే డా. రాఘుమయి దయానంద్ పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశ విముక్తి కోసం తెల్ల దొరలను సైతం లెక్క చేయకుండా పోరాడిన వీరుడు సుభాష్ చంద్రబోష్ అని, ఆయన పుట్టిన రోజు తప్ప చనిపోయిన రోజు లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి,





భత్తుల భరత్,దొడ్డా శ్రీనివాస్, కమల్ పాషా, కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఉప సర్పంచ్ కొలవనేని ధనుంజయ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు పార్టీల ఆధ్వర్యంలో :

సుభాష్ చంద్రబోష్ 126వ జయంతి వేడుకల సందర్భంగా సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో మంగళవారం బీఆర్ఎస్, సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోష్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం తెల్లదొరపై పోరాడి తన ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్రం తెచ్చి పెట్టిన మహనీయుడు సుబాష్ చంద్రబోష్ అని ఈ సందర్భంగా వారన్నారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోష్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుభాష్ యువజన సంఘం అధ్యక్షులు పిఎల్. ప్రసాద్, ఉపాధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్‌రావు, కొత్తూరు సత్యనారాయణ, ఎస్ఎల్. నర్సింహారావు, లింగమూర్తి, ప్రసాద్, హన్మంతరావుపాల్గొన్నారు.

# వేంసూరులో గ్యాస్ కంపెనీని పునరుద్దరించండి : సీపిఐ నాయకులు దండు

సత్తుపల్లి,జనవరి 23,(ప్రభాతవార్త):

మండల కేంద్రమైన వేంసూరులో కొనసాగుతున్న గ్యాస్ పాయింట్‌ను పునరుద్దరించాలని, గ్యాస్ కొన్ని నెలల నుండి సరఫరా చే యకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. వేంసూరు మండల పరిధిలోని వేలాది మంది వినియోగ దారులకు ఉపయోగపడుతున్న గ్యాస్ కంపెనీ కొన్నాళ్లగా గ్యాస్ సప్లయ్ చేయకపోవడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్యాస్ పాయింట్‌ను పునరుద్దరించి వినియోగదారులకు గ్యాస్ సప్లయ్ చేయాలని, లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపిఐ ఆధ్వర్యంలో



వేంసూరు డిప్యూటీ తహసీలార్‌కు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇమ్మిడిశెట్టి రామలక్ష్మీ, వేంసూరు మండల ఎన్ఎఫ్ఐ మహిళా కన్వీనర్ రంజాన్‌బి, రైతు సంఘం మండల అధ్యక్షులు రావి నారాయణరావు, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ అధ్యక్షులు మిట్టపల్లి సత్యవతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు లోకా వెంకటేశ్వర్‌రావు, ఏఐటియుసి నాయకులు పిల్లి బుచ్చాలు, ఏఐవైఎఫ్ యూత్ పెదరేష్ నాయకులు షేక్. హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఫల్టీ డ్రైవర్ మృతి



గుండాల, జనవరి 23 (ప్రభాతవార్త) :

మండలంలోని సాయనపల్లి గ్రామపంచాయితీ ట్రాక్టర్ మంగళవారం ప్రమాదవశాత్తు ఫల్టీ కొట్టడంతో డ్రైవర్ బొమ్మెర రామ్మూర్తి (35) అక్కడికక్కడే మృతి చెందాడు, వివరాల్లోకి వెళితే రోడ్డుకు ఇరువైపుల మొక్కలకు ట్యాంకర్‌తో నీళ్ళు పోస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఫల్టీకొట్టడంతో ఇంజన్ క్రిందపడిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. రామ్మూర్తి మృతి చెందడంతో ఆకుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

బొమ్మెర రామూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు

సాయనపల్లి గ్రామపంచాయితీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న బొమ్మెర రామ్మూర్తి ప్రమాదవశాత్తు విధుల్లో మృతి చెందడంతో మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ, ఐఎఫ్‌టియు నాయకులు వై వెంకన్న, పర్షక రవి, గడ్డం లాలయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మొక్కలకు ట్యాంకర్‌తో నీళ్ళుపోస్తుండగా ప్రమాదం జరిగి మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.

## నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య

పినపాక, జనవరి 23, (ప్రభాతవార్త

నర్సింగ్ చదివే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని మద్దులగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని పర్శిక శైలజ (19) మంగళవారం ఉదయం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి విద్యార్థిని శైలజ మృతి చెందింది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు

## తల్లిదండ్రులు మందలించారని కూతురు మృతి

కారేపల్లి, జనవరి 23, (ప్రభాతవార్త :



తల్లిదండ్రులు మందలించారని కూతురు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని కొత్తూరుతండాలో మంగళవారం జరిగింది. కారేపల్లి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తూరుతండాకు చెందిన బానోత్ మహేశ్వరి (17) ఖమ్మం ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. సంక్రాంతి సెలవులకు వచ్చి ఇంకా వెళ్ళనందున కాలేజీకి ఎందుకు వెళ్ళటం లేదని తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన మహేశ్వరి మధ్యాహ్నం ఎవ్వరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న పైకప్పు రేకులకు ఉన్న రాడ్డుకు చీరతో ఉరి వేసుకుంది. గమనించిన స్థానికులు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు వచ్చే సరికి మహేశ్వరి చనిపోయి ఉంది. మృతురాలి తండ్రి బానోత్ ఈర్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

## నేటి నుంచి ఇంటింటా హనుమాన్ చాలీసా పారాయణం

అవధూతేంద్ర భక్తమండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ

కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, రామకృష్ణాపురం, గోపాలపురం, పెద్దలచ్చతండా, కొర్రతండా గ్రామాలలో 41రోజులు 41సార్లు



హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమును నిర్వహిస్తున్నట్లు అవధూతేంద్ర భక్తమండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ మంగళవారం తెలిపారు. లోక కళ్యాణార్థం అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నుండి 41రోజులు నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా ఇంట్లో చేయించుకోదలిచిన వారు అవధూతేంద్ర భక్తమండలి వారిని సంప్రదించాలని ఆయన కోరారు. భక్తులు పాల్గొని కార్యక్రమును విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# ఈ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు మాకొద్దు

**-ఉపాధ్యాయుడి ప్రవర్తనతో విద్యార్థుల అవస్థలు**

**-పాఠశాల హెచ్ఎంకు ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు తీరు ఆక్షేపణగా ఉందని, అతని ప్రవర్తన వల్ల బాలబాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల హెచ్ఎంకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడు ప్రవర్తన సరిగా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం నిలదీసారు. ఈ సందర్భంగా అతనిపై పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎంకు అతనిని విధుల్లో నుండి తొలగించాలని ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న ఉపాధ్యాయుడిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తుండగా ఇప్పుడే తరగతి గదిలోకి వెళ్ళి వస్తానంటూ ఉడాయించాడు. ఆ ఉపాధ్యాయుని ప్రవర్తన వల్ల బాలబాలికలు ఇబ్బందులు పడుతున్నారని సక్రమంగా పాఠశాలకు కూడా రాకుండా వింత ప్రవర్తన వల్ల విద్యార్థులు భయపడుతున్నారని, తక్షణమే అతనిని పాఠశాల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ఉపాధ్యాయుడు గతంలో నర్సాపురం పాఠశాలలో కూడా అనేక వివాదాల్లో చిక్కుకుని ఉన్నతాధికారుల చర్యలకు గురయ్యాడు. మరలా పర్ణశాలలో పోస్టింగ్ తెచ్చుకుని పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడుగా కొనసాగుతున్నాడు. ఇదిలా ఉండగా పాఠశాల హెచ్.ఎం, దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య అజమాయిషీగా ఉన్న పాఠశాలలో ఈ ఉపాధ్యాయుడు పలు ఆరోపణలు ఎదుర్కోవడం కొసమెరుపు.



# బూర్గంపహాడ్ మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



సారపాక పట్టణంలో గల వాసవి ఫంక్షన్ హాల్ నందు సోమవారం సాయంకాలం బూర్గంపహాడ్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు అధ్యక్షతన నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారి, కమిటీ ఏర్పాటు గురించి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కమిటీ నుంచి ఎన్నికల పరిశీలకులు బందారు కృష్ణయ్య పర్యవేక్షణలో సమావేశానికి విచ్చేసిన ఆర్యవైశ్య శాశ్వత సభ్యులు ఏకగ్రీవంగా 2024-25 సంవత్సరాలకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా భూమా వెంకటచంద్రశేఖర్, కేతేపల్లి ప్రవీణ్, దోసపాటి మల్లికార్జున రావులను ఎన్నుకోవడం జరిగింది. పలువురు బూర్గంపహాడ్ మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు జిల్లా జనరల్ కౌన్సిల్‌ని విజయవంతం చేయండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణ కేంద్రంలో జనవరి 29న జరగబోయే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) జిల్లా జనరల్ కౌన్సిల్‌ని



జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కృష్ణ సాగర్‌లో గోడపత్రికలను పీడీఎస్‌యు జిల్లా నాయకులు ప్రణయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని, కేజీ నుండి పీజీ వరకు విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 పేరుతో అశాస్త్రీయమైన సనాతన, మూఢ భావజాలంతో విద్యా రంగాన్ని నింపి విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తున్నారని, ఇందులో భాగంగానే పాఠ్య పుస్తకాల్లో డార్విన్ జీవ పరిణామక్రమ సిద్ధాంతంను తొలగించారని, మహనీయుల చరిత్రలను కూడా రూపు మాపే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలతో ముందుకు వచ్చిన కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య పేరుతో విద్యార్థులను మోసం చేసిందని, నూతనంగా రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చెయ్యకుండా విద్యారంగంపైన దృష్టి సారించాలని వారు కోరారు. ఇలాంటి పరిణామాల నడుమ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) భద్రాద్రికొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ 2024 జనవరి 29న భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తుందని, ఈ కౌన్సిల్‌ని జయప్రదం చెయ్యాలని విద్యార్థి లోకాన్ని వారు కోరారు.

# అలరించిన హరినామ సంకీర్తనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తిరుమల తిరుపతి దేవస్థానంలు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి కే.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గ్రామంలో ఉన్న శ్రీకృష్ణాలయంలో నిర్వహించిన హరినామ సంకీర్తనలు భక్తులను అలరించాయి. రేగుబల్లి గ్రామానికి చెందిన పాండవకృష్ణ భజన మండలి అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు సమక్షంలో మూడు రోజుల పాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. తిరుమల తిరుపతిలో ఈ భజన బృందం గతంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నందున టీటీడీ ఆధ్వర్యంలో ఈ భజన కార్యక్రమాలు జరుగుతున్నాయి. హరినామ సంకీర్తనలు, భజన పాటలు భక్తులను అలరించాయి. భజన బృందం సభ్యులు జే.విష్ణు,జే.రాణి, చెక్క సావిత్రి, తారదేవి, ఎస్.జానకమ్మ, ఆర్.సరోజిని, పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు కేసులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి

**-ఉద్యమ నేత తిప్పన సిద్దులు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సమావేశం పోడియం నరేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమకారులు తిప్పన సిద్దులు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. 69 నుండి ఉద్యమకారులకు అన్ని విధాలా అన్యాయం జరుగుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. అన్ని వదులుకొని తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. కొత్తగా ఏర్పాటైనా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, హెల్త్ కార్డుతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేసులతో సంబంధం లేకుండా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటికి రూ.5లక్షలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తోడేటి సత్యనారాయణ, నల్లమోతు సురేష్, బాగి వెంకటరావు, బూపెల్లి నర్సింహారావు, మర్రి సాంబిరెడ్డి, శ్రీపాద రవికుమార్, పారుపల్లి శ్రీనివాసరావు, వలదాసు సాలయ్య, అబ్దుల్ అలీ, దామోదర్ రెడ్డి, వెంకటరాములు, శనగ పుల్లయ్య, బొర్రా రాఘవులు, రాంమోహన్, చక్కా నర్సయ్య, భూపతి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 22 కిలోల గంజాయి పట్టివేత

**-పోలీసుల అదుపులో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు**

**-వివరాలు వెల్లడించిన సీఐ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

అక్రమంగా రవాణా చేస్తున్న 22 కిలోల గంజాయిని బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం వెలుగుచూసింది. దీనికి సంబంధించి పోలీస్ స్టేషన్‌లో పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కుంట వద్ద 22 కిలోల గంజాయిని కొనుగోలు చేసి బ్యాగుల్లో స్కూటీపై రవాణా చేస్తుండగా సోమవారం సాయంత్రం ఎస్ఐ రాజ్ కుమార్‌కు అందిన సమాచారం మేరకు సారపాక వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానం వచ్చి వారిని ఆపగా పరారయ్యేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకున్నారు. అయితే పట్టుబడిన వారిని విచారించగా బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన గిరిబోయిన విష్ణువర్ధన్‌తో పాటు బూర్గంపహాడ్, సారపాకకు చెందిన మరో ఇద్దరు మైనర్లుగా నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద ఉన్న 22 కిలోల గంజాయి ప్యాకెట్లను స్టేషన్‌కు తరలించామన్నారు. ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వినయ్ వివరాలు వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.5లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# భద్రాచలం పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లానింగ్(జీపీడీపీ) గ్రామసభలో పట్టణ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించడం జరిగింది. సభలో పట్టణ కార్యదర్శి గద్దం స్వామి మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో కరెంటు లైన్లు లేని కాలనీలో కరెంటు స్తంభాలు వేయాలని, కాలనీలలో అవసరమైన చోట సైడ్ డ్రైన్లు, సీసీ రోడ్లు నిర్మించాలని, రామాలయం దగ్గరలో కరకట్టపై ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని, ప్రాథమిక విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేక అద్దె ఇండ్లలో నిర్వహిస్తున్నారని, తక్షణమే పక్కా భవనాలు నిర్మించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇవ్వాలని, పని అడిగిన వారికి ఉపాధి హామీ పనులు చూపించాలని కోరారు. పట్టణంలో అనేక గృహాలకు ఇంటి పన్నులు వేయలేదని, ఇంటి పన్నులు లేనివారికి ఇంటి పన్నులు వేయాలని అన్నారు. పట్టణంలోని అన్ని కాలనీలలో కరెంటు స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు వేయాలని, కాలనీలలోని ఖాళీ స్థలాలలో పెరిగిన పిచ్చి మొక్కలు చెట్లలో పందులు వేరవిహారం చేస్తున్నాయని, పెరిగిన పిచ్చిమొక్కలను, చెట్లను తొలగించాలని కోరారు. చెడిపోయిన చేతిపంపులకు(బోరింగ్) మరమ్మత్తులు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు చుక్కా మాధవరావు, ఎస్.డీ.ఫిరోజ్, జి.లక్ష్మణ్, శాఖ కార్యదర్శులు బి.ధర్మారావు, ఏ.లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్రస్థాయి ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు వచ్చే నెల అనగా ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా గోడపత్రికలు, స్టిక్కర్లు, ఆహ్వానాలు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ భద్రాచలం ప్రతీక్ జైన్ ఆవిష్కరించినట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి తెలిపారు. విద్యారంగంలో విద్యాభివృద్ధి ప్రతి బంధకాలను చర్చించి ప్రభుత్వానికి పరిష్కార మార్గాలను అందజేయడం జరుగుతుందని, అందరికి సమానమైన విద్య అందించాలని సంకల్పంతో ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు. జిల్లా కార్యదర్శి డి.ఉమాదేవి, మండలాల బాధ్యులు వి.ముత్తయ్య, ఉపాధ్యాయులు చంద్రకళ, రాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన




వైరా,జనవరి23,(ప్రభాతవార్త):
వైరా నియోజకవర్గ కేంద్రంలోని సోసల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో పాముకాటుకు గురైన ఇంటర్ విద్యార్థిని కొంగల ప్రసన్నకు మెరుగైన వైద్యం అందించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కళాశాలలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో ఉన్న చెట్లను తొలగించాలని, కళాశాలలో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ వైరా సోసల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. కళాశాలలో విపరీతంగా చెట్లు గడ్డి పెరిగి పాములు, విష సర్పాలు తిరుగుతున్నాయని, దీని వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. స్కూల్, కళాశాల పర్యవేక్షణలో జిల్లాస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జిల్లా అధికారులపై తగిన చరణయలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్కూల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

## స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



వైరా,జనవరి23,(ప్రభాతవార్త):
వైరా మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి త్వరగా పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలను తీసుకొని వెళ్లి త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్, మండల అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కార్యదర్శి చేపల ప్రకాశం, జిల్లా బాధ్యులు ఆర్.అచ్యుత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ యువజన నాయకులు జవ్వాజి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు, ఆది ఆనందరావు, శీలం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పిఆర్‌టియు మండల అధ్యక్షులుజయకర్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించటంలో పిఆర్‌టియు సేవలు హర్షించదగ్గవన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్, సుజాత, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణ ద్వారానే మెరుగైన సమాజ నిర్మాణం: డాక్టర్ పీటర్ సల్మాన్




కొణిజర్ల,జనవరి23,(ప్రభాతవార్త):
ప్రపంచ మానవాళి క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని, ఆయన బోధనలు అనుసరించి నడుచుకొనుట ద్వారానే ప్రపంచం మెరుగైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమని నేషనల్ బైబిల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ పీటర్ సల్మాన్ మంగళవారం ఖమ్మం బడ్జెట్ హోటల్‌లో జరిగిన ఆన్‌లైన్ బైబిల్ ట్రైనింగ్ సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం బడ్జెట్ హోటల్ నందు నేషనల్ బైబిల్ కాలేజ్



తెలంగాణ కోఆర్డినేటర్ వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ గొల్లమందల నోవా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలేజ్ వారి ఆన్‌లైన్ బైబిల్ కోచింగ్ ద్వారా తర్ఫీదు పొందిన వారికి గౌరవ డాక్టరేట్, ఆర్డినేషన్, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్‌ను డాక్టర్ పీటర్ సల్మాన్ చేతులు మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ప్రతిఒక్కరూ తమ జీవన విధానంలో మొదటి ప్రాధాన్యత దేవుని ఇవ్వాలని, ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని, క్రీస్తు బోధనలను అనుసరించుట ద్వారానే ప్రపంచ మానవాళి మెరుగైన సమాజంగా తీర్చిదిద్దుకోవడం సాధ్యమవుతుందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ వి.ఇమ్మానుయేల్, రిజిస్టార్ ప్రొఫెసర్ జెబకుమార్, నేషనల్ బైబిల్ కాలేజీ తెలంగాణ కోఆర్డినేటర్ డాక్టర్ గొల్లమందల నోవా, వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ బృందం పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ భూ సేకరణపై పెసా గ్రామసభ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :
దుమ్ముగూడెం గోదావరి వద్ద నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూ సేకరణపై పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పెసా గ్రామసభను తహసీల్దార్ పి.చంద్రశేఖర్ నిర్వహించారు. భూ సేకరణలో భూమిని కోల్పోతున్న రైతుల వివరాలు సభలో అధికారులు చదివి వినిపించారు. చిన్నబండిరేవు గ్రామంలో 41.22 ఎకరాలు, లక్ష్మీనరసింహారావుపేట గ్రామంలో 50.10 ఎకరాలు భూ సేకరణ చేయుటకు ఈ పెసా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గ్రామసభకు తెలిపారు. భూ సేకరణకు అందరూ సహకరించాలని తహసీల్దార్ తెలపగా అందుకు వారు అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, గిర్దావర్లు ఆదినారాయణ, లక్ష్మయ్య, సర్వేయర్ నర్సయ్య, పలువురు అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ భూ సేకరణ గ్రామసభలో వినతిపత్రాలు అందజేత

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :
దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సీతమ్మ సాగర్ ప్రాజెక్టు రెండవ విడత భూ సేకరణ సందర్భంగా మంగళవారం జరిగిన పెసా గ్రామసభలో టీడీపీ మండల అధ్యక్షుడు భూ నిర్వాసిత రైతాంగ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు దుమ్ముగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పర్యావరణ అనుమతులు లేక కోర్టులో సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేస్తే గ్రామసభల పేరుతో భూ సేకరణ ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. 500ల సంవత్సరాల క్రితం ఆనాడు ముత్యాలమ్మ దేవత విగ్రహ స్థలం ఇప్పటికి స్థానికుల చేత పూజలందుకుంటుండగా అట్టి దేవాలయ స్థలం కూడా ప్రాజెక్టు పేరుతో పోతుందని, దేవాలయం నిర్మాణానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఉసర్పంచ్ సర్పంచ్ వాగే ఖాదర్‌బాబు, పెసా కమిటీ కార్యదర్శి వాగే రాజేశ్వరి, పొడియం వెంకటరమణ, టీ.లలిత, తుష్టి కామరాజు, పూనెం భూపతిరాజు, హరిబాబు, పాల్గొన్నారు.

---------




## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



బోనకల్, జనవరి 23, (ప్రభాతవార్త)
తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబు తనయుడు నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను మంగళవారం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ యువగళం కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 3500 కి.మీ పాదయాత్ర నిర్వహించి, ఆశేష ప్రజల ఆదారాభిమానాలు పొందడమే కాకుండా పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తున్న యువ కెరటం నారా లోకేష్ ఇలాంటి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషిస్తారని, రాజకీయాల్లోకి రాబోయే యువతకి లోకేష్ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు సాదినేని హనుమంతరావు, నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, తూము పురుషోత్తం, కరివేద పిచ్చయ్య, చంద్ర ప్రసాద్, మామిళ్ల నర్సింహారావు, కొండలరావు, బొగ్గవరపు రామచంద్రయ్య, మండేపూడి గోర్కి, మండ నరేందర్, సాదం నాగేశ్వరరావు, కుర్రం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన కొమ్మినేని రమేష్‌బాబు



ముదిగొండ,జనవరి 22, (ప్రభాతవార్త) :
ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు మంగళవారం రోజున హైదరాబాదులో డిప్యూటీ సీఎం భట్టి ఇక్రమార్క చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని ఉన్నటువంటి సమస్యలపై వినతిపత్రం మంగళవారం అందజేశారు.దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముదిగొండ మండలానికి ఒక రోజు కేటాయించి మండలంలోని సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్, సిమ్మసత్తి యల్లయ్య, సారంగి నాగేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో పశువైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, (ప్రభాతవార్త)
సీజనల్ వారీగా పశువులలో సంక్రమించే వ్యాధులను అరికట్టేందుకు మంగళవారం మండల పరిధిలోనిమర్రిగూడెం పంచాయతీలో మండల పశువైద్యాధికారి రాంప్రసాద్ వైద్యశిబిరం నిర్వహించారు. పశు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రత్యేకంగా పశువులలో గర్భకోశ సమస్యలకు చికిత్సనిర్వహించారు. అనంతరం నట్టనివారణ మందులతో పాటు రైతులకు మినరల్ మిక్చర్ పౌడర్‌ను ఉచితంగాఅందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గంగా భవాని, కృష్ణమాచారి, సూపర్‌వైజర్ చెన్నయ్య, గోపాలమిత్రలు వెంకటేశ్వరరావు, మధు పాల్గొన్నారు.




## నూతన భూగర్భగనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి

### - సీఎండీని కలిసిన ఎమ్మెల్యే, ఏఐటీయూసీ బృందం

కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:



కోల్‌బెల్టు ప్రాంతాల్లో ప్రతిపాదనలో ఉన్న నూతన ప్రాజెక్టులతో పాటు కొత్త భూగర్భ గనుల ఏర్పాటుపై యాజమాన్యం దృష్టి సారించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, సాబీర్‌పాషాతో కలిసి సంస్థ సీఎండీ బలరాంను కలిసి చర్చించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ... గడిచిన దశాబ్ధా కాలంగా ఒక్క నూతన భూగర్భ గనిని ప్రారంభించలేదని, గత ప్రభుత్వం నూతన గనులు ఏర్పాటు చేస్తామన్న హామీ వలన బాట పట్టిందని అన్నారు. బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని కోరారు.

## అశ్వాపురంలో జిపిడిపి గ్రామసభ

అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.




అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ (జిపిడిపి)గ్రామ పంచాయతీ డవలప్‌మెంట్ ప్లాన్ తుది గ్రామసభ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన జరిగింది.ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రతి గ్రామసభకు హాజరై సమస్యలను తెలియజేసినపుడే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. 2024.2025జిపిడిపి ని గ్రామసభ ఆమోదించింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్ మండలపరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ ఎంపీటీసీ తుక్కాని గంగాభవాని వార్డుసభ్యులు గాదె కేశవరెడ్డి చంద్రకళ చిక్కా పద్మ కొమరం కౌసల్య నూకల శ్రావణి సంధ్య జిపి కో ఆప్షన్‌సభ్యులు గంజి షాహిద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితావేణి ఏఎన్‌ఎంలు అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు ఐకేపీ విఓఎలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లపై పుట్టినరోజు వేడుకలు జరుపుకోవద్దు

### - కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైం, జనవరి 23 - ప్రభాతవార్త:

కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, యువత ఎవరైనా సరే సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా రోడ్లపై పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. వాహనదారులకు ఇబ్బందులకు కలిగించే విధంగా రోడ్లకు అడ్డంగా, డివైడర్లపై పుట్టినరోజులు, యూత్‌ల పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్‌శాఖ ఈ చర్యలు చేపడుతుందని వెల్లడించారు.

# పూర్వ విద్యార్థులకు ఇచ్చిన హామీ నెరవేర్చి

### - నా మిత్రుడు మిత్రసేన పేరును

### నిలబెడతా : ఎమ్మెల్యే జారె

చండ్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:

చండ్రుగొండ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థుల నైపుణ్యత పెంపొందించే క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే 2000 నుంచి 2006 వరకు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు చండ్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి, వియ్యంబంజర ఈ నాలుగు మండలాల్లో సుమారు లక్ష మందికి పైగా జనాభా ఉన్నారు. ఆ నాలుగు మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో డిగ్రీ కాలేజీల మినీ క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు లేవు. విద్యార్థుల తమ భవిష్యత్తు కోసం ఉన్నత విద్య కోసం



చండ్రుగొండ నుంచి కొత్తగూడెం వరకు 23 కిలో మీటర్ల జూలూరుపాడు నుంచి కొత్తగూడెం 23 కిలోమీటర్లు వియ్యం బంజరం నుంచి సత్తుపల్లి 18 కిలోమీటర్లు, అన్నపురెడ్డిపల్లి నుంచి సత్తుపల్లికి 33 కిలో మీటర్ల వరకు పైగా సమయాన్ని వెచ్చించి ప్రయాణం చేయాల్సి వస్తుందని, గతంలో ప్రజాప్రతినిధులు వాటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు కానీ ఒకటి అభివృద్ధి జరగలేదని, జనాభా పెరుగుదల దానికి తగ్గ అభివృద్ధికి సమాలోచన చేస్తూ చదివిన పూర్వ విద్యార్థులు ఈ నాలుగు మండలాల ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ మినీ క్రీడా ప్రాంగణం, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని 2009 నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే కీర్తిశేషులు వగ్గెల మిత్రసేన చండ్రుగొండ మండలంలో అన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు మారినా హామీలు మాత్రం నెరవేరలేదంటూ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుత ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ఫోన్ చేసి మిత్రసేన ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే తన మిత్రుడు మిత్రసేన ఇచ్చిన హామీలను నెరవేర్చి తన మిత్రుడి పేరు నిలబెడతానంటూ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నందమోహన్, రాజేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఐదుగురు ఎస్సైల బదిలీలు

కొత్తగూడెం క్రైం, జనవరి 23 - ప్రభాతవార్త:

జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగూడెం త్రీటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న జీవన్‌రాజును జూలూరుపాడు ఎస్సైగా బదిలీ చేశారు. జూలూరుపాడు ఎస్సైగా ఉన్న పురుషోత్తంను కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ములకలపల్లిలో ఎస్సైగా ఉన్న సాయికిషోర్‌రెడ్డిని దమ్మపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ఉన్న రవికుమార్‌ను కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సైగా బదిలీ చేశారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న తిరుపతిరావును భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు వీఆర్‌గా అటాచ్ చేశారు.

## సీఐ ఆధ్వర్యంలో సన్మానం

కొత్తగూడెం క్రైం, జనవరి 23 - ప్రభాతవార్త:



పోలీస్‌శాఖలో 37 సంవత్సరాలుగా సర్వీస్‌ను పూర్తి చేసుకొని పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్ సీహెచ్ ప్రభాకర్‌రావును పోలీస్ అధికారులు సన్మానించారు. ఈకార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సైలు, ఆర్ఐ హోంగార్డ్స్ నరసింహారావు, హెచ్‌సీలు శ్రీనివాసరావు, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలుడిని ఎత్తుకెళ్లేందుకు యత్నం

కొత్తగూడెం క్రైం, జనవరి 23 - ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలంలోని హోలీతండాకు చెందిన ఐదేళ్ల బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లేందుకు యత్నించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... గ్రామంలో ఆడుకుంటున్న బాలుడిని ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆటోలో ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది చూసిన స్థానికులు అడ్డుకొని బాలుడిని విడిపించి తల్లిదండ్రులకు అప్పగించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఈ విషయంపై విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

పాల్వంచ అర్బన్, జనవరి 23 - ప్రభాతవార్త:



జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆవిష్కరించారు. అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, ఉద్యోగులు ఈసందర్భంగా కలెక్టర్‌ను శాలువ కప్పి సన్మానించారు. జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పద్మశాలి ఉద్యోగులు కలెక్టర్‌ను సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అనంతుల లక్ష్మీనారాయణ, దూలం నటరాజ్, దూలం నటరాజ్, పసునూతి వెంకటేశ్వర్లు, ఉమేశ్వరి, కొండ సర్వేశ్వరరావు, కొండి పద్మజ, వేములు మురళి, వెల్లండి దుర్గాప్రసాద్, కుంట శంకరయ్య, కూచన మనోహర్, సంపత్‌కుమార్, గంజి నిరంజన్ పాల్గొన్నారు.

## శానిటేషన్ మెరుగుపరచడంలో పంచాయతీ అధికారులు సఫలం

### -బీఆర్ఎస్ నాయకుడు అకోజు సునీల్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:




భద్రాచలం పట్టణంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రామసభలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచడంలో పంచాయతీ అధికారులు కార్యకర్వం సఫలం అవుతుందని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఈడీ వీధి లైట్లు ఏర్పాటు చేసిందని, భద్రాచలం పంచాయతీలో ప్రతి కాలనీలో ఎల్ఈడీ ఏర్పాటు చేసే విధంగా గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వం ఆ విధంగా సహకారం చేయాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ గోదావరి వాటర్ ప్రతి ఇంటికి సక్రమంగా వస్తున్నాయని, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులు పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని, భద్రాచలం గ్రామపంచాయతీ అభివృద్ధి విషయంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సలహాలు, సూచనల మేరకు భద్రాచలం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. అనంతరం కొన్ని స్థానిక సమస్యలపై గ్రామపంచాయతీ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోలా రాజు, యూత్ ప్రెసిడెంట్ గాడి విజయ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు మారెడ్డి గణేష్, మహిళా నాయకులు సీతామహాలక్ష్మి, బత్తుల నరసింహులు, శివప్రసాద్, డానియల్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.




# డీఎంహెచ్‌వోపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*
నంగారభేరి లంబాడీ హక్కుల పోరాట సేమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న తాను లంబాడా సామాజిక వర్గాలకు న్యాయం చేసే క్రమంలో డీఎంహెచ్‌వోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో తనపై పాల్వంచ పట్టణ పోలీసు స్టేషన్‌లో అక్రమ ఫిర్యాదు చేశారని ఏజెన్సీ హక్కుల కోసం పోరాడుతున్న తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిపై చర్యలు తీసుకోవాలని గుగులోత్ రాజేష్ నాయక్ ఎమ్మెల్యే కూనంనేనిని కోరారు. రాజ్యాంగ బద్ధంగా గిరిజన సామాజిక వర్గాలకు ఉద్యోగ అవకాశాలు, ప్రయోజనాలు కల్పించకుండా డీఎంహెచ్‌వో డాక్టర్ జేవీఎల్ శిరీష రాజ్యాంగానికి విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను గిరిజనేతరలతో భర్తీ చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ జయంతి

*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాస్‌చంద్రబోస్ గొప్ప దేశభక్తుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా చిన్నబజార్ నేతాజీ వ్యాయామశాలలో, పోస్టాఫీస్ సెంటర్‌లో జరిగిన నేతాజీ జయంతి ఉత్సవాల్లో రంగాకిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయపతాకాన్ని ఎగురవేసి సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాజేశ్వరరావు, బండ్ల రమేష్, ఇలాపాటి లక్ష్మణ్, గోపాల్, చింతలచెర్వు శ్రీనివాసరావు, గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ కోసం సన్నాహక సమావేశం

*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*



జిల్లా పంచాయతీ అబివృద్ధి ప్రణాళిక తయారీ కోసం సన్నాహక సమావేశాన్ని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల యొక్క ఆర్థిక అభివృదినద పెంపొందించి సామాజిక న్యాయం సాధించేందుకు 2024-25 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలయ్యే నిధులతో గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రణాళికల తయారీ కోసం మార్గదర్శకాలను సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవోలు, పర్యవేక్షకులకు సూచించారు. ఈ నిధులద్వారా నిర్దేశిత నిధులుగా 60 శాతం గాను, అనిర్దేశిత నిధులుగా 40 శాతం గాను రెండు రకాలుగా విడుదల చేయబడతాయన్నారు. నిర్దేశిత నిధుల్లో 30 శాతం శానిటేషన్ వర్క్స్ కోసం, 30 శాతం తాగునీటి అవసరాల వర్క్స్ కోసం వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, డిస్ట్రిక్ట్ పీఆర్‌ఈఈ శ్రీనివాసరావు, పీఆర్‌ఈఈ డివిజన్ భద్రాచలం మంగ్యానాయక్‌లు పాల్గొన్నారు.

## ఆంగ్లేయులపై దూసుకెళ్లిన బుల్లెట్ నేతాజీ

*పాల్వంచ అర్బన్, జనవరి 23 - ప్రభాతవార్త:*
ఆంగ్లేయులపై దూసుకెల్లిన బుల్లెట్ నేతాజీ అని, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామకృష్ణ, నామ బుచ్చయ్య, సయ్యద్ రషీద్, మంజూర్, రజాక్, రాంచందర్, రాంకిషోర్, కొచ్చర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ కానిస్టేబుల్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా శివయ్య

*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ నాల్గవ జోన్ జిల్లాకు చెందిన పాల్వంచ రవాణాశాఖ ఆర్టీఏ చెక్‌పోస్టులో పనిచేస్తున్న నంది శివయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా రామకృష్ణ (హన్మకొండ), జనరల్ సెక్రటరీ నంది ఝశివయ్య (భద్రాద్రి కొత్తగూడెం), ట్రెజరర్‌గా బడే సాహెబ్ (ఖమ్మం) ఎన్నుకున్నారు. ఈ నెల 22వ తేదీన ఈ ఎన్నిక హైదరాబాద్‌లో జరిగింది. రానున్న కాలంలో తమ యూనియన్‌కు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా, తాము బాధ్యత తీసుకుంటామని అన్నారు. తమపై నమ్మకం ఉంచి నూతన కమిటీ అద్యక్ష , కార్యదర్శులుగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నిర్మాణరంగ కార్మికుల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*



వచ్చేనెల 16వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిర్మాణ రంగ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉప్పుతల నరసింహారావు పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా అద్యక్షుడు బ్రహ్మోచారీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం 1996 నిర్మాణ రంగ కార్మికులచట్టాన్ని రద్దు చేసి నిర్మాణ రంగ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, కార్మిక చట్టాలను రద్దు వల్ల కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు లాభాలు సమకూర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమంపై కార్మిక హక్కులపై దాడి చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొని అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గుర్రం రాములు, అశోక్, కృష్ణయ్య, ఉపేందర్, మురళి పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలి

*చంద్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:*



ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ.4500 జీవనభృతి ఇవ్వాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 25వ తేదీన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. మంగళవారం స్థానిక ఆటో స్టాండ్ కార్మికులను ఉద్దేశించి అర్జున్ మాట్లాడుతూ... రవాణా రంగంలో ట్రాలీ డ్రైవర్, ఆటో డ్రైవర్లు దతితర రంగాల కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సామాజిక భద్రత పథకాలు ప్రవేశపెట్టడం లేదని, అనారోగ్యం పాలైన వయస్సు పైబడిన కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని అన్నారు. వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. ఈ కార్యక్రరమంలో రామడుగు వెంకటాచారీ, విప్పర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో చంద్రబోస్ జయంతి

*చుంచుపల్లి, జనవరి 23 - ప్రభాతవార్త:*



రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సుభాష్ చంద్రబోష్ జయంతిని నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాముల ఆధ్వర్యంలో చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే స్వాతంత్ర్య సమర యోధుడు సుభాష్‌చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్, పూనెం శ్రీనివాస్, పాల సత్యనారాయణ, శివ, దుంపల రాజేష్, వనమా రాము, బాల ప్రసాద్, సుందర్‌లాల్ కోరి తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో నేతాజీ జయంతి వేడుకలు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 23 - ప్రభాతవార్త:*
మండలంలోని త్రివేణి పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ... స్వరాజ్యస్థాపనకై ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి స్వారాజ్య సిద్ధికి కారకుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.



# పంచాయతీ నిధులు దుర్వినియోగంపై కొరవడిన పారదర్శకత

**నాటకీయంగా చెక్‌పవర్ రద్దు**

**30,98,550రూ.ల కుంభకోణానికి రూ.5,49,750 రికవరీలకు ఆదేశాలు**

**గ్రామసభలో సమాధానమివ్వలేకనే గైర్హాజరు...?**




**దమ్మపేట రూరల్,జనవరి23 ప్రభాతవార్త :**

మేజర్ గ్రామపంచాయితీలో అభివృద్ధి నిధులు కోటి రూపాయలకు పైగా అటుకెక్కాయి. దీనిపై 2019-20.2020-21లో సర్పంచ్,ఉపసర్పంచ్ లను సస్పెండ్ చేయాలని, వారి యొక్క చెక్‌పవర్‌ను రద్దు చేయాలంటూ పంచాయితీ వార్డు సభ్యులు, ప్రజా సంఘాల నేతలు అప్పటి కలక్టరుకు ఫిర్యాదు చేశారు. పంచాయితీలో గ్రామసభలు జరగకుండా నిరసనలు చేపట్టారు దాదాపుగా నెల రోజుల వరకు పంచాయితీలో తీర్మానాలు, అభివృద్ధి పనులు జరగకుండా నిలుపుదల చేశారు. ఆనాడు కలక్టర్ డిపివో ద్వారా క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశాలు జారీ చేశారు. చెక్‌పవర్ రద్దు చేస్తామని వార్డు సభ్యులకు హామీ కూడా ఇచ్చారని వార్డు సభ్యులు తెలిపారు. 24.8.2020న వార్డు సభ్యులు లిఖితపూర్వకంగా కలక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఆర్సీ నం.పి2/972/2020న సమగ్ర విచారణకు డివిజనల్ పంచాయితీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం డివిజనల్ పంచాయితీ అధికారి విచారణ జరిపి ఎటువంటి పాలనా పరమైన అనుమతులు లేకుండా పంచాయితీ జనరల్ ఫండ్ నుండి ఎలక్ట్రికల్ సామానుల కొనుగోలు కు రూ.12,96,116 లు,యస్.యఫ్.సి నిధుల నుండి నిబంధనలకు విరుద్ధంగా యం.బి చేయకుండానే రూ.14.13.034 లు,గ్రామపంచాయితీ టియఫ్‌సి నిధులనుండి ఎటువంటి బిల్లులు లేకుండా రూ.3,89,400లు మొత్తంగా రూ.30,98,550 లు నిబంధనలకు విరుద్ధంగా ఖర్చులు చేశారంటూ డియల్‌పివో నివేధిక ద్వారా ది.14.09.2020న జిల్లా కలక్టర్‌కు సమర్పించనైనది.ఈ నివేధిక ఆధారంగా జిల్లా కలక్టర్ ఆర్‌సి నెం.పి2/972/2020 ప్రకారం ది.03.11.2020న సర్పంచ్, ఉపసర్పంచ్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేగాక ఇట్టి దుర్వినియోగ ఆరోపణలకు తగిన సమాధానం ఇవ్వాలని సర్పంచ్, ఉపసర్పంచ్ లకు ఆదేశాలు జారీ చేయనైనది.ప్రజా ప్రతినిధులు సకాలంలో స్పందించకపోవడంతో మరలా సుజాతనగర్ యంపివోను విచారణ చేపట్టవలసిందిగా ది.03.02.2021న ఆదేశించారు. అట్టి విచారణలో కూడా 432 నియమనిబంధనల ప్రకారం నిధులను వినియోగించకుండా దుర్వినియోగానికి పాల్పడినట్లు మరొకసారి నిర్ధారణ చేశారు. అంతేగాక పంచాయితీ రాజ్ చట్టం 2018 అనుసరించి 2018 సెక్షన్ 37(5) ప్రకారం గరిష్టంగా 6నెలల పాటు తాత్కాలికంగా సర్పంచ్, ఉపసర్పంచ్ లను పదవి బాధ్యతలనుండి తొలగించుచూ ఉత్తర్వులు జారీ చేశారు. అటు తర్వాత అధికార ప్రభుత్వ అండతో తిమ్మిని బమ్మిని చేసి 33 రోజులలో మరలా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తమ పదవులను కాపాడుకోగలిగారు. హైదరాబాద్ హైకోర్టు డబ్ల్యు.పి. నం. 6640/2020 ల ప్రకారం మరలా సర్పంచ్ ,ఉపసర్పంచ్ లను పదవిలో కొనసాగవలెనంటూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో వార్డు సభ్యులు నివ్వెరపోయారు. ఎటువంటి అవినీతి జరగలేదని, అంతా సక్రమంగా ఉందంటూ మరలా యధావిదిగా విధులు నిర్వహించడం జరిగింది. ఎవరో చేసిన అన్యాయానికి ప్రభుత్వ ఉద్యోగి కార్యదర్శిపై వేటు పడింది. ఇదంతా గత 3 సంవత్సరాల క్రితం సంఘటన. దీనికి ఇప్పుడు తాజాగా వార్డు సభ్యులు గత నెలరోజులనుండి కలక్టర్‌కు ఫిర్యాదులు చేయగా తాజాగా 17 వతేదీన కలక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏమంటే పంచాయితీలో కోటి రూపాయల అవినీతి జరగలేదు గానీ 5,49,750 రూపాయలు మాత్రమే అవినీతి జరిగింది.దీనికి సర్పంచ్, ఉపసర్పంచ్ లను కారకులను చేస్తూ వారి చెక్‌పవర్ రద్దు చేస్తున్నట్లు, వారి ద్వారా అట్టి అవినీతి పాలైన మొత్తాన్ని రికవరీ చేయనున్నట్లు యంపిడివో ద్వారా ప్రకటనలు చేయడం జరిగిందని వార్డు సభ్యులు పేర్కొంటున్నారు. ఇక్కడే మతలాబు గమనించినట్లైతే అంటే అవినీతి ఐతే జరిగింది గానీ కోటి రూపాయలు కాదు, తక్కువ మొత్తంలో షుమారుగా 5లక్షల 50వేలు అన్నట్లు అధికారులు చూపుతున్నారు. దొంగతనం చేసిన వారు పెద్ద వస్తువు తీసిన, చిన్న వస్తువు తీసిన దొంగ దొంగకాక దొర ఎలా అవుతాడు మరి, కాకాపోతే కాస్తంత చిన్న దొంగ అనుకోవడం కోసం అధికారులు కొందరు ప్రయత్నాలు చేశారని వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ కార్యాలయంలో సోమవారం జరగవలసిన గ్రామసభ వాయిదా పడింది. గ్రామసభలో ప్రజా సంఘాల నేతలు, వార్డు సభ్యులు మొత్తం చెక్ నంబర్‌తో సహా ఎక్కడ ఎలా అవినీతికి పాల్పడ్డారో ఆధారాలతో సహా చూపుతామని సోషల్ మీడియా వేధికగా హెచ్చరికలు జారీ చేయడంతో సర్పంచ్, ఉపసర్పంచ్ లు గ్రామసభకు రాకుండా డుమ్మాకొట్టారు. అంతేగాక ప్రభుత్వ అధికారి యంపివో కూడా మారుమూల పెద్దగొల్లగూడెం లోని గ్రామసభకు హాజరయ్యారే తప్ప, మేజర్ పంచాయితీలో ఉన్న మేజర్ సమస్యపై దృష్టి సారించలేదని ప్రజాసంఘాల నేతలు ఆరోపించారు. దీనికి అధికారులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి, నిజా నిజాలను వెల్లడి చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయితీలోకి ప్రజా ప్రతినిధులుగా వచ్చిన ప్రతి ఒక్కరూ లక్షల్లో సొమ్మును కాజేస్తుంటే సామాన్యులు ప్రశ్నించడం చాలా అరుదు. అటువంటిది ధైర్యంగా వివరాలను ఆధారాలతో బయటపెడతామని బహిరంగంగా సవాల్ చేస్తుంటే నిగ్గుతేల్చాల్సిన అధికారులు మాత్రం నమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కడుశోచనీయంగా ఉందంటూ గ్రామసభలకు వచ్చిన గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. మొత్తం 14 మంది వార్డు సభ్యులు ఉంటే ఒకే ఒక్క వార్డు సభ్యుడు 6వ వార్డుకు చెందిన పగడాల రాంబాబు మాత్రమే ఇట్టివిషయాన్ని పట్టుదలతో చేదించాలని కంకణబద్ధుడై ఉన్నట్లు తెలుస్తుంది. ఇట్టి అవినీతి సొమ్మును రికవరీ చేసి పంచాయితీ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షులు యండీ వలీపాషా, సీనియర్ సిటిజన్‌లు గడ్డిపాటి సత్యంలు ఆధారాలతో లెక్కలు చూపుతామని, వాటిలో అవినీతి చేసిఉన్నంతవరకే సమాధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎట్టకేలకు 25 వతేదీన జరిగే గ్రామసభలో నైనా లెక్కలు తేలుతాయా...? లేక తారుమారు అవుతాయా...? అనే ప్రశ్న ప్రజలలో సంశయాత్మకంగానే ఉంది.



## విద్యార్థులు చదువు విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**చంద్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. తన పదేళ్ల రాజకీయ క్రీడలో ఎమ్మెల్యేగా గెలవాలంటే ఇంత కాలం పట్టిందని ఆయన విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కోసం తాను ఎంతైనా చేస్తానన్నారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ముందు 20 రోజుల పాటు అల్పాహారం కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రూ.10 వేలు వితరణగా అందజేశారు. వేకువ ఫౌండేషన్ మోటివేటర్ చందు విద్యార్థుల నడవడిక, భవిష్యత్తు కాలం గురించి అవగాహన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృంధం ఎమ్మెల్యే జారెను శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం కృష్ణకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు మధుబాబు, స్పందన, కాంగ్రెస్ నాయకులు సారేపల్లి శేఖర్, భోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, ఏడుకొండలు, సంకా శంకర్, గుగులోత్ బాబు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు మధుబాబు, స్పందన, కాంగ్రెస్ నాయకులు సారేపల్లి శేఖర్, భోజ్యా నాయక్, తుమ మ్మలపల్లి సురేష్, ఏడుకొండలు, సంకా శంకర్, గుగులోత్ బాబు, కష్ణవేణిలు పాల్గొన్నారు.

## నిండు మనస్సుతో "అక్షరాల తోవ" కు ఆర్థిక చేయూత

**సాహితీ కథల పుస్తక ముద్రణకు వైవి ఆర్థిక సహాయం**

**తెలుగు ర్త్రాషాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ"**

**ఖమ్మం,జనవరి 23, ప్రభాతవార్త ః**



తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ" 6వ వార్షికోత్సవ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథలు వారం వారం నిర్వహించిన కవితల పోటీలలో ఉత్తమంగా ఎంపికైన కథలు, కవితల పుస్తక ముద్రణకు ప్రముఖ సేవా తత్పరులు, ఉపాధ్యాయులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) ఆర్థిక సాయం అందించారు. ఈ సంస్థ సభ్యులు అడగగానే సహృదయంతో స్పందించి రూ. 15వేల చెక్కును మంగళవారం సాహితీ సంస్థ బాధ్యులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్‌లకు అందించారు. ఈ సందర్భంగా "అక్షరాల తోవ" బాధ్యులు నామా పురుషోత్తం మాట్లాడుతూ.... వైవి దాతృత్వాన్ని అనేకసార్లు విన్నామని, నేడు మాకు చేసిన సహాయంతో స్వయంగా చూశామన్నారు. వారికి సాహిత్యం మీద ఉన్న అభిలాష ప్రోత్సాహాన్ని తమ సంస్థ ఎన్నటికి మర్చిపోదన్నారు. వారికి తమ సంస్థతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు అందరి తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వైవి మాట్లాడుతూ.... తాను కథలు, కవితలు రాయలేనని, రాసేవాళ్ళంటే ఎనలేని ఇష్టమని అన్నారు. 'అక్షరాల తోవ' చేస్తున్న సాహితీ సేవ గురించి తెలుసుకుని వారు అడగగానే నిండు మనసుతో ఆర్థిక సహాయం చేయాలనిపించి చేయూతని అందించగలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ పాఠశాల ధ్రానోపాధ్యాఉలు శంకర్‌రావు, సయ్యద్‌షఫీ, ఉరిమళ్ళ సునంద, పునాటి వెంకటేశ్వర్లు, హెచ్ నారాయణరావు, సోలా శ్రీనివాసరావు, ఉస్మాన్ అలీ, రమేష్, బ్రహ్మం, ప్రవీణ్ పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జనవరి 23 - ప్రభాతవార్త:**



పదవీ విరమణ పొందిన వారు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనం దంగా గడపాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. కొత్తగూడెం యూనిట్‌లో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖలో 37 సంవత్సరాల సర్వీస్‌ను పూర్తి చేసుకొని పదవీ విరమణ పొందిన ప్రభాకర్‌రావును ఆయన సన్మానించారు. పోలీస్‌శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. పదవీ విరమణ పొందిన వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోంగార్డ్స్ నరసింహారావు, హెచ్‌సీలు శ్రీనివాసరావు, హోంగార్డు అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది

### 24న జాతీయ బాలికా దినోత్సవం

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం,జనవరి 23, ప్రభాతవార్త :**
ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులతో నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు మరణాలు తగ్గించడానికి చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో నమోదైన గర్భిణులలో ఏప్రిల్, 2023 నుండి ఇప్పటి వరకు ఒక అమ్మాయి ఉన్న గర్భిణులు 519 మంది, ఇద్దరు అమ్మాయిలు ఉన్న గర్భిణులు 123 మందికి ఆబార్షన్‌లు అయినట్లు, ఇట్టి ఆబార్షన్ లపై సీరియస్ గా విచారణ చేసి, కారణాలు కనుక్కొవాలని, కావాలని ఆడపిల్ల అని తెలుసుకొని ఆబార్షన్ చేయిస్తే, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 1000మంది అబ్బాయిలకు 1050మంది అమ్మాయిలు రేషియోగా ఉండాల్సి ఉండగా, జిల్లాలో 905మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారన్నారు. దత్తత పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లలో 2546మంది వివాహం అయి, 5సంవత్సరాలు దాటి పిల్లలు లేనివారు ఉన్నట్లు, ఇట్టి వారికి దత్తతపై కౌన్సిలింగ్ ఇచ్చి చైతన్యం తేవాలన్నారు. దత్తతకు ధరఖాస్తు చేసుకున్న తర్వాత పిల్లలు కలిగితే దత్తత రద్దు చేసుకోవచ్చని తెలియజేయాలన్నారు. కారా (సెంట్రల్ ఆడప్షన్ రెగ్యులేషన్ అథారిటీ) ఆమోదం లేకుండా చట్టపరంగా దత్తత చేల్లదన్నారు. బంధువుల పిల్ల దత్తతలో కూడా కారా ద్వారా జరగాలని ఆయన తెలిపారు. ప్రతి సూపర్‌వైజర్ తమ పరిధిలో కనీసం 5గురిని దత్తతకు సిద్ధం చేయాలన్నారు. సామ్, మామ్ పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం , చికిత్సను అందించి ఆరోగ్యవంతులను చేయాలన్నారు. ఆరోగ్యలక్ష్మీ ద్వారా గన్భిణీలు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ ఆహారం, కేంద్రానికి వచ్చి తినేలాగా ప్రోత్సహించాలన్నారు. అనీమియా కేసులు గుర్తించిన చోట సరేన పర్యవేక్షణ చేసి, మందులు వేసుకునేలా చూడాలన్నారు. అనీమియా విముక్తి భారత్ ఆర్బీఎస్‌కె బృందం ద్వారా పరీక్షలు నిర్వహజంచి, తదనుగుణంగా చికిత్స అందించనున్నట్లు ఆయన అన్నారు.



ఆరోగ్యలక్ష్మీ, ఎస్ఎన్సి క్రింద నమోదులు జరిగేలా చూడాలన్నారు. గర్భిణీల ఎస్ఎన్సి క్రింద నమోదులు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సంతకాల సేకరణలో కలెక్టర్ సంతకం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ బి మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా విద్యాధికారి ఇ సోమశేఖరశర్మ, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదుకోండి.. న్యాయం చేయండి

### భూ కబ్జాదారుల నుంచి నా ఇంటిని కాపాడండి...

### మంత్రి తుమ్మలకు పాలకుర్తి కృష్ణ దంపతులు విజ్ఞప్తి

**ఖమ్మం, జనవరి 23, ప్రభాతవార్త :**
భూ కబ్జాదారుల నుంచి నా ఇంటిని కాపాడాలని, భూ కబ్జాదారులు ఆగడాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఖమ్మం శాసనసభ్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ దంపతులు మంగళవారం వినతిపత్రం అందజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరంలో వైరా రోడ్డు మైసమ్మ గుడి పక్కన 2004లో ప్రభుత్వ స్థలం 100గజాలు పాలకుర్తి జ్యోతికి కేటాయించడం జరిగిందని, ఆ స్థలంలో దేవుడు సామాగ్రి పూలు, కొబ్బరికాయలు అమ్ముకొని జీవనం కొనసాగించేవాళ్ళం. రాను రాను మైసమ్మ గుడి వెడలప్ చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని, 2018లో ఇల్లు కట్టుకుంటుంటే కార్పొరేటర్ చావా నారాయణ, బికసాని జస్వంత్, ఆళ్ల అంజిరెడ్డిలు మా స్తలంపై కన్నేసి దొంగ పత్రాలు పుట్టించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వ్యక్తుల నుంచి నా ప్లాట్‌కు విముక్తి కల్పించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రి తుమ్మలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు సుధాకర్, నర్సింహా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం,జనవరి 23, ప్రభాతవార్త :**



ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజి జయంతి వేడుకలు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నేతాజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్ర్యం కోసం తృణప్రాయంగా అర్పించారని, స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేవ స్వాతంత్ర్యాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జి చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యడ్లపల్లి సంతోష్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మంగళవారం ఉదయం నారాయణగూడ వెంకట్ బల్మూర్ స్వగృహంలో కలిసి భారతదేశంలోనే అతి చిన్న వయసులోనే పెద్దల సభ శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన వెంకట్ బల్మూర్‌ని శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి వారు చేపట్టిన పోరాటాలు, తద్వారా అనాటి ప్రభుత్వం పెట్టిన కేసులు తదితర విషయాలు నెమరు వేసుకున్నారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువతకు మంచి మెసేజ్ వెల్లింది అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోషన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, మధిర అసెంబ్లీ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మాజీ ఎన్ఎస్‌యుఐ జిల్లా ఇంచార్జి అర్జున్ మహంతి పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, జనవరి 23, ప్రభాతవార్త :**
తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం అనుబంద కళాశాల హైదరాబాద్, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పశువైద్య శిబిరానికి సంబంధించి రూపొందించిన గోడపత్రికను జిల్ల కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య శాఖ అధికారి వేణుమనోహర్‌రావు మాట్లాడుతూ.... జాతీయ సేవా పథకంలో భాగంగా మధిర పరిసర ప్రాంతాలలో ఫిబ్రవరి 1 నుండి వారం రోజులు పశు వైద్య శిబిరాలు నిర్వహించబడుతాయని శిబిరంలో నిపుణులైన అద్యాపక బృందం పశు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. పశు వైద్య శిబిరాల నిర్వహణ కార్యక్రమాన్ని సిద్దినేఇన గూడెం గ్రామం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఈ శిబిరంలో ప్రదానంగా పిండ మార్పిడి ప్రక్రియ, రాజశ్రీ కోళ్ళ పంపిణీ, ఖనిజ లవణాల మిశ్రమం, వివిద రకాల వ్యాధుల చికిత్స, ఫిబ్రవరి 1 నుండి 7వరకు పశు గర్బకోశ వ్యాధి చికిత్సా శిబిరంలో ప్రొఫెసర్ డా॥ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపాల్ వెటర్నరీ కాలేజి డా॥ వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గైనకాలజీస్ట్ ప్రొపొఫెసర్ డా॥అనుమోలు విజయ్, సంయుక్త సంచాలకులు డా॥ వేణుమనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**-మండల, పట్టణ సీపీఐ నాయకులు**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23 :*
గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత ఎమ్మెల్సీ ఎన్నికలకు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్‌లు కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రానున్న ఎమ్మెల్సీ వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు వెంటనే ఓటు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును నమోదు చేసుకున్న వారు కూడా మళ్లీ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. సీపీఐ నాయకులు సోందె కుటుంబరావు, సర్వం, ఎస్వీనాయుడు, వీరయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23 :*
గుండాల మండలంలో ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. గుండాల మండలం సాయనపల్లి పంచాయతీలో కార్మికుడు ట్రాక్టర్ డ్రైవర్ బొమ్మెర రాంమూర్తి హరితహారం మొక్కలు నీళ్లు పడుతూ ట్రాక్టర్ బోల్తా పడి మరణించడం దురదృష్టకరమని వారి మృతికి సంతాపం తెలిపారు.

## ఎయిడ్స్ అవగాహనపై కళాజాత ప్రచారం

*పినపాక, జనవరి 23, ప్రభాతవార్త*
ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాజాత ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని జానంపేట, ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో పోలూరి రాము జానపద కళాబృందం హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై పల్లె సుద్దుల కళారూపాలతో ప్రచారం నిర్వహించారు. హెచ్‌ఐవి ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, సుఖ వ్యాధుల గురించి నిరోధ విశిష్టత, మందుల ప్రాముఖ్యత ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాడ్ తెరిసా మహిళా స్వచ్ఛంద సంస్థ పిఎం సాగర్ రెడ్డి, ఓఆర్‌డబ్ల్యు ఫైర్ ఎడ్యుకేటర్సు సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్, మలేరియా క్లస్టర్ అధికారులు, కళాకారులు పోలూరి రాము, సతీష్, గుడిపల్లి పుల్లారావు, కొచ్చర్ల గురవయ్య, లలిత సహ కళాకారులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు మిషన్ భగీరథ నీళ్ళు రెండురోజులు నిలిపివేత

*అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.*
మండలపరిధిలోని మిట్టగూడెం సమీపంలోని రథంగుట్ట వద్ద నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ మరియు పంప్‌హౌస్ మెయింటెనెన్స్ పనుల కారణంగా ఈ నెల 27,28తేదీలలో పినపాక నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మణుగూరు సబ్ డివిజన్ మిషన్ భగీరథ గ్రిడ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పోరెడ్డి మహేందర్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఇదేనా ప్రజాస్వామ్యం

**-భారత్ జోడో న్యాయ్ యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అడ్డుకోవడం భద్రతా వైఫల్యమే**

**-మణుగూరు కాంగ్రెస్ ధర్నాలో ఎమ్మెల్యే పాయం**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23 :*
భారత్ జోడో న్యాయ్ యాత్ర చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అస్సాంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడంపై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాహుల్ గాంధీకి మద్దతుగా నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా యాత్ర చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్యమేనా అని ప్రశ్నించారు. కొందరూ అగ్రనేత రాహుల్‌కు ప్రమాదం తలపెట్టే ప్రయత్నంలో భాగంగానే భారత్ జోడో న్యాయ్ యాత్రను అడ్డుకున్నారన్నారు. నగావ్ జిల్లాలోని బతద్రవ్ సత్రం ఆలయాన్ని సందర్శించకుండా బీజేపీ గుండాలు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని అడ్డుకున్నారన్నారు. ఈ చర్య పూర్తిగా శాంతి భద్రతలు కాపాడలేని అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యమే అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి వస్తున్న విశేష ఆధరణ చూడాలేక ఇలాంటి దాడులకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, పాల్వంచ రాములు, పోలమూరి రాజు, ఆవుల సర్వేశ్వర్‌రావు, దొబ్బల వెంకటప్పయ్య, నామా వెంకటేశ్వరరావు, నూరుద్దీన్, జీవరత్నం, గుడిపూడి కోటేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, కొర్స ఆనంద్, గాండ్ల సురేష్, చింతల కృష్ణ, వి.వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23 :*
మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రామానుజవరం గ్రామంలో గల ఆధరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, గాజుల రమేష్‌కుమార్, జి.రాజయ్య, ఎ.సత్యనారాయణ, రమేష్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ఫాస్టర్ మాలాకీ తదితరులు పాల్గొన్నారు.




## వేములూరులో ఆయుర్వేద వైద్యశిబిరం

*అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.*



మండలంలోని మారుమూల ప్రాంతమైన మనుబోతులగూడెం పంచాయతీలోని వేములూరులో మంగళవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో మహిళలు రక్తహీనత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అశ్వాపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ అరుణ వివరించారు. శిబిరానికి హాజరైన మహిళలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద జీవనశైలి ఔషదాల విశిష్టత మరియు వాతావరణ మార్పులద్వారా శారీరకంగా సంక్రమించే వ్యాధులు వాటి నివారణ చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ స్టాఫ్ జి రాధిక గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులు

**- ఈనెల 26న ఘనసన్మానం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి23:*
బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పనిలో అంకితభావంతో పనిచేసిన 2024 సంవత్సరానికి మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా 8మంది ఎంపికైనట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ మంగళవారం తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోతనసవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో అత్యుత్తమ కార్మికులను ఏరియా జీఎం దుర్గం రామచందర్ అవార్డులతో





సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా నక్క సుమిత్(ఈపీ ఆపరేటర్, పీకేఓసీ-2), వెనిగళ్ల రాజశేఖర్(ఈపీ ఎలక్ట్రీషన్, పీకేఓసీ-2), దుడ్డుకూరు మురళి(ఈపీ ఎలక్ట్రీషన్, పీకేఓసీ-2), గడ్డం శ్రీహరిబాబు(పిట్టర్, మణుగూరు ఓసీ), షేక్ చాంద్‌పాషా(అసిస్టెంట్ ఫోర్‌మెన్, కేపీయూజీ), జక్కం రమేష్(ఫిటర్, కేసీహెచ్‌పీ), ఆర్ రాంబాబు(పీఏ, జీఎం ఆఫీసు), పి.వెంకటశివరామరాజు( ఫిటర్, ఏరియా వర్కు షాపు)లు ఎంపికయ్యారన్నారు. ఈ ఉద్యోగులకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**-ఉత్తమ అధికారిగా సీహెచ్ శ్రీనివాసరెడ్డి**

మణుగూరుఏరియా ఉత్తమ అధికారిగా పీకేఓసీ-4 ఎస్ఈ సీహెచ్ శ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారు. మణుగూరు ఏరియా బెస్ట్‌సింగరేణియన్‌గా కేసీహెచ్‌పీలో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేసే సుందర్ రాజన్ నల్లన్ ఎంపికయ్యారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఘనంగా సన్మానించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు.

## ఘనంగా జాతీయ పరాక్రమ్ దివాస్



కురవి,జనవరి23,ప్రభాతవార్త

మండలంలోని సుదనపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నేతాజి సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా జాతీయ పరామక్రమ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సుభాష్ చంద్రబోస్ జన్మించిన జనవరి 23న ప్రతి సంవత్సరం పరాక్రమ్ దివాస్ జరుపాలని చెప్పినట్లు తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం ప్రదీప్‌కుమార్, తాతారావు, ఎండి అంజద్‌పాషా, ఎస్.కె అస్మత్‌పాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాంస విక్రయాలు నిలిపివేత

మరిపెడ,జనవరి23,ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26న మున్సిపల్ కేంద్రంలో మాంస విక్రయాలు నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశానుసారం గణతంత్ర దినోత్సవం రోజున మాంసము, చికెన్, చేపల విక్రయాలు నిలపుదల చేస్తున్నామన్నారు. ఈ నిబంధనలను వ్యాపారస్థులు కచ్చితంగా పాటించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ మురళి, హస్సర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట పార్లమెంట్ టికెట్ ఆదివాసిలకే కేటాయించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి23,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ స్థానం ఆదివాసిలకే కేటాయించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ డిమాండ్



చేశారు. మంగళవారం స్థానిక పెరుమాల్ల జగన్నాథం భవన్‌లో జెఎసి జాతీయ చైర్మన్ చందా లింగయ్యదోర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్‌లో గత మూడు పర్యాయాలుగా లంబాడ సామాజిక వర్గానికే కేటాయించారని ఈ దఫా అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసిలకు రాజకీయంగా అవకాశం కల్పించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో అధివాసిలు అధికంగా ఉన్నందున 2024లో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసి అభ్యర్థులకే అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఎసి రాష్ట్ర ఇంచార్జ శ్రీనాథ్, లక్ష్మయ్య, రత్నం, శరత్, సత్యనారాయణ, నారాయణ, వాసం రామకృష్ణ, పులి శ్రీను, కృష్ణప్రసాద్, పాపారావు, నర్సింగరావు, దుర్గ, బాలరాజు, రాజు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



## వేగంగా ఏర్పాటు పూర్తి చేయాలి : జీఎం



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త23:

ఈ నెల 26న సింగరేణి 24 ఏరియా గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర వేడకలకు సంబంధించిన ఏర్పాట్లును జీఎం జాన ఆనంద్ మంగళవారం పరిశీలించారు.ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగ సింగరేణి అద్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యాక్రమాలను నిర్వహించటం అనవాయితి,అందులో భాగంగపట్టణంలోని పలు పాఠశాలలకు ఆహ్వానం అందిస్తారు.దానికి అనుగణంగ ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ట్రాక్టర్ డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలి

ఇల్లందు,రూరల్,జనవరి, ప్రబాతవార్త23:

సాయనపల్లి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తు ట్రాక్టర్ బోల్లాపడి మృతిచెందిన డ్రైవర్ బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వమేఅన్ని విధాల అదుకోవాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యునియన్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి జిగట వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,పంచాయతీ పరిధిలో మొక్కలకు నీళ్ళు పోస్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుందని దీని దృష్ట్యి మృతిడికుటుంబానికి రూ.10లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## దోపిడి రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు




గార్ల, జనవరి23 ప్రభాతవార్త:

దోపిడి, పీడన అణిచివేత లేని సమాజ స్థాపన కోసం కృషిచేసిన మహనీయుడు కారల్‌మార్క్స్, లెనిన్ అని పిడిఎస్‌యు మండల ప్రధాన కార్యదర్శి మునగాల మహేష్ కొనియాడారు. గుంటూరు కారం సినిమాలో విలన్ పేర్లకు కారల్‌మార్క్స్, లెనిన్ మహనీయుల పేర్లు వాడటాన్ని నిరసిస్తూ మండల పరిధి మద్దివంచ గ్రామంలో దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రపంచానికి కమ్యూనిజంను పరిచయం చేసిన వ్యక్తిని శ్రామికవర్గ సిద్దాంతందాస్ క్యాపిటల్ రచించిడమే కాక రష్యాదేశంలో విప్లవం విజయవంతం చేసినది లెనిన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పేదప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలు జరుగుతున్నాయని, ప్రజల సమస్యల కోసం పోరాటాలు చేసి జీవితాలు త్యాగం చేసిన మహనీయుల పేర్లను విలన్ పేర్లకు వాడటం డైరక్టర్ చేసిన తప్పిదమని, వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని పేర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులుకె.పవన్, డి.సతీష్, రామకృష్ణ, పృథ్వీరాజ్, వినయ్, గుంశ, బోలేశ, తదితరులున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి

గార్ల, జనవరి23 ప్రభాతవార్త:

విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను అలవరుచుకొని వాటి గౌరవించడం నేర్చుకోవాలని విశ్వశాంతి విద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్, సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని విద్యాలయంలో సాంస్కృతిక నృత్యపోటీలు, ఆటల పోటీలను నిర్వహించారు. ఈసందర్బంగా పాఠశాలలో నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు, సంస్కృతి సంప్రదాయలను గౌరవించేటట్లు, వాటిని తెలియచెప్పే పాటలు డాన్స్‌లు, స్కిట్లు ఆకర్షణీయంగా, అందరని అలరించాయి. విద్యతో పాటు ఆటాపాటలు, శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించి మెదడు మేదస్సును పెంపొందిస్తాయని, మంచినైపుణ్యాలను అలవరుచుకొని భవిష్యత్ సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరిచుకుంటు మనోదైర్యంగా ఎదగాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.




## సంఘవిద్రోహ శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు : సిఐ



గుండాల, జనవరి 23 ప్రభాతవార్త :

సంఘ విద్రోహ శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల సిఐ రవిందర్ అన్నారు. గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆళ్ళపల్లి మండలం అడవి రామవరం గ్రామంలో గుత్తికోయలు నివసిస్తున్న గ్రామాన్ని మంగళవారం సిఐ రవిందర్ సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎవరూ సంఘ విద్రోహ శక్తులకు సహకరించ వద్దని మంచిగా పని చేసుకొని జీవించాలని మీకు ఏసమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సాధ్యమైనంత వరకు ఎలాంటి సమస్యలైనా పరిష్కారం చూపుతామని సంబంధిత అధికార్ల దృష్టికి తీసుకెళ్ళి ప్రజల అవసరాలను తీర్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. పిల్లలను మంచిగా చదివించి ప్రయోజకులను చేయాలని సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామానికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి ఎస్ఐ రితీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త23:

దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఇల్లందులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ పట్టణంలోని కురగాయల మార్కెట్ వద్ద ఉన్న అయన విగ్రహం వద్ద కూరగాయల



మార్కెట్ కమిటీ నిర్వహించిన ఓ కార్యాక్రమానికి ఎమ్మల్యే కోరం కనకయ్య హజరై నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాలిలర్పించారు.ఈ సందర్భంగ అయన పోరాట ప్రతిమనుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానీ,కౌన్సిలర్లు.నాయకులు పాల్గొన్నారు.ఇదిఇలా ఉండగ ప్రభుత్వ డిగ్రీ కళశాలలో నిర్వహించిన నేతాజీ జయంతి వేడుకల్లో కళశాల అధ్యాపకులు పాల్గొని అయన విగ్రహానికిపూలమాల వేసి నివాలిలర్పించారు.ఈ కార్యామ్రంలో ప్రిన్సిపల్ పోలారపు పద్మ,అధ్యాపకులు శేకర్, రాజు, బిందుశ్రీ, కిరన్‌కుమార్, రాజు, ఇంద్రాణీ, రాజు, సరిత,వెంకటేశ్వరున్న,లక్ష్మణ్‌రావు,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబోష్ జయంతి వేడుకలు



దమ్మపేట ఏజెన్సీ, జనవరి 23, ప్రభాతవార్త:
సుభాష్ చంద్రబోష్ 127వ జయంతి సందర్భంగా దమ్మపేటలోని సుభాష్ చంద్రబోష్ సెంటర్‌లోల్ గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను చేసిన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు నివాళ్లు అర్పించారు.

## పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలి



రాజాపేట ప్రభాతవార్త:
నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం రాజాపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దామోదర్‌ను కలిసి తన ఓటు దరఖాస్తు ఫారాలను సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. నవంబరు 1,2020 నాటికి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారందరూ ఓటు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటర్ జాబితా చెల్లదు కావున అర్హత కలిగిన పట్టభద్రులంతా ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా గాని, ఆఫ్లైన్ ద్వారా గాని ఫారం-18 దరఖాస్తు చేసుకోవాలని ప్రవీణ్ కుమార్ పట్టభద్రులను కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన చెవిటి ఉప్పలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వెటర్నరీ డాక్టర్ బర్మా రామచందర్, నాయకులు కొండం మహేందర్ రెడ్డి, ఠాకూర్ భీకాం సింగ్, ఠాగూర్ పున్ రాజ్ సింగ్, గుర్రాల బాల కనకయ్య, దొబ్బల గణేష్, కొండ ముత్యం రెడ్డి, కోటగిరి బాలచారి, కొల్లూరు ఆంజనేయులు, కొన్యాల రాంరెడ్డి, దొబ్బల కనకయ్య, సాయిలు, చంద్రయ్య, మురళి, బత్తుల పోచన్నపేట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

రాజాపేట ప్రభాతవార్త:
జనవరి 26న గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఆఫీసులలో, అన్ని గ్రామాల్లో, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని రాజాపేట తహసిల్దార్ దామోదర్‌కి ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ వినతిపత్రాన్ని అందజేశారు. రెండు సంవత్సరాలు 11 నెలల 18 రోజులు కష్టపడి, మనకు భారత రాజ్యాంగాన్ని అందించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టని వారిపై, చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, వరకల తిరుపతి, గుమ్ముల ప్రభాకర్, బింగి కరుణాకర్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదు తప్పనిసరి

దమ్మపేట రూరల్,జనవరి23 ప్రభాతవార్త :
రాష్ట్రంలో అతి త్వరలో జరగనున్న వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉమ్మడి జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలనుకునే గ్రాడ్యుయేట్స్ తప్పని సరిగా ఫిబ్రవరి 6వతేదీ లోగా తమ ఓటుహక్కు నమోదును చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ ముజాహిద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు.నమోదుకు కావలసిన పత్రాలు 1.ఓటరుకార్డు ఎపిక్ నంబర్.2.ఆధార్ కార్డు,3.పాస్‌పోర్టు సైజు ఫోటో.4.డిగ్రీ లేదా డిప్లొమా ఒరిజనల్ సర్టిఫికెట్ 5.మొబైల్ నంబర్.6.ఈ మెయిల్ అడ్రస్ .ఓటరు నమోదును ఎవరికి వారే కంప్యూటర్ లేదా యాండ్రాయిడ్ ఫోన్ ల ద్వారా నమోదు ప్రకియ చేసుకోవచ్చు. లేదా దగ్గరలో ఉన్న ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా నైనా చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ నవంబర్ 2020 కంటే ముందుగా అర్హత పొందినదై ఉండాలన్నారు. అన్ని వివరాలను ఆఫ్‌లైన్ ద్వారా నింపిన ఫామ్ 18 ధరఖాస్తును స్థానిక తహశీల్దార్ లేదా,ఆర్డీవో కార్యాలయం నందు అందజేయవలెనన్నారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే వారికి సైట్ అడ్రస్ ను తహశీల్దార్ కార్యాలయం వద్ద తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా మరలా ఏదేని మార్పులు చేర్పులు ఉన్నట్లైతే వాటిని కూడా సరిచేసుకుంటూ మరలా ధరకాస్తు చేసుకోవచ్చునన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఆయిల్‌ఫామ్ రైతులు



దమ్మపేట ఏజెన్సీ, జనవరి 23, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌలిశాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావును
తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ సంఘం అధ్యక్షుడు ఆళ్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పామాయిల్ రైతులు తుమ్మల వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ సందర్భంగా ఫామాయిల్ రైతులు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైతులు తుమ్మలతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, ప్రభుత్వం రైతులకు చేయూతనందించాలని కోరారు. అలాగే సాగు భూమి కలిగి ఉన్న పట్టా దారు, రెవెన్యూ పత్రాలు లేనందున ఆయిల్‌ఫామ్‌సాగుకు ఇబ్బందిగా ఉందని రైతులను దృష్టిలో పెట్టుకొని ఫామాయిల్ మొక్కలను, అలాగే ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అందించేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేస్తూ వినతపత్రం అందజేశారు.

## కొండ రెడ్ల స్థితి గతులపై నివేదిక అందించాలి



దమ్మపేట ఏజెన్సీ, జనవరి 23, ప్రభాతవార్త:
భద్రాచలం ప్రాజెక్టు అధికారి ఆదేశానుశారం మండలపరిధిలోని పూసికుంట గ్రామంలో నివశిస్తున్న కొండ రెడ్ల స్థితి గతులపై, వారి జీవన విధానంపై వివరాలు సేకరిస్తున్నట్లు దమ్మపేట తహసీల్దార్ ఎండి. ముజాహిద్దీన్ మంగళవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆరోగ్యశాఖ, ఏపిజివిబి శాఖల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండరెడ్ల జీవన విధానం, వారి జీవన విధానంపై నివేదిక తయారు చేసి బుధవారం (నేడు) తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ నివేదికను భద్రాచలం ఐటిడిఏ పీవోకు పంపించనున్నట్లు తెలిపారు.




## మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షునిగా నరేష్



అశ్వారావుపేట రూరల్, జనవరి 23 ప్రభాతవార్త:
అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా దండాబత్తుల నరేష్ నియామకం కావడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు నరేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంబంధిత ఉత్తర్వులను జారె నరేష్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో కోరంపల్లి చెన్నారావు మాట్లాడుతూ నేటి నుండి అశ్వారావుపేట మండలంలో ఉన్నటువంటి యువత అందరిని కలుపుకొని ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ యువను మేలుకొలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కాగా మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## అయోధ్యలో ప్రభాకరాచార్యులు కవిత్వానికి స్థానం





అశ్వారావుపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:
పట్టణానికి చెందిన కవి, సాహితీవేత్త డాక్టర్ సిద్దాంతపు ప్రభాకచార్యులు వ్రాసిన కవితకు జాతీయ సాహిత్య పరిషత్ జాతీయ స్థాయిలో ప్రచురించిన "అయోధ్య" సంకలనంలో స్థానం దక్కింది. అయోధ్య రామజన్మభూమిలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని ప్రముఖ సాహితీవేత్త, తెలుగుదళం ఛానల్ సిఇఒ నంది శ్రీనివాస్, జాతీయ సాహిత్య పరిషత్ కార్యదర్శి గాజుల రవీందర్ సారథ్యంలో ప్రచురించిన ఈ పుస్తకంలో శ్రీరాముని జీవితాన్ని, రామాయణాన్ని, ఆలయ నిర్మాణం గురించి వచన, పద్య కవితలు, వ్యాసాలు ముద్రితమైనాయి. కాగా శ్రీరాముని మూర్తిమత్వాన్ని వర్ణిస్తూ ప్రభాకరాచార్యులు వ్రాసిన శ్రీరామచంద్రుడు అనే వచన కవిత ఇందులో ప్రచురితమైంది. ఈ పుణ్య కార్యంలో తన కలానికి అవకాశం లభించడం పట్ల కవిగా తన జన్మసార్థకమైందని ప్రభాకరాచార్యులు అన్నారు. దేశం యావత్తు గర్వించదగిన జాతీయ స్థాయి గ్రంథంలో స్థానిక కవి సిద్దాంతపు రచనకు స్థానం లభించడం పట్ల సాహితీవేత్తలు, వక్తలు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు సహస్ర చండీ హోమము

అశ్వారావుపేట రూరల్, జనవరి 23 ప్రభాతవార్త:
కామాఖ్యామృత శోధన వారిచే ప్రపంచ శాంతి సౌభాగ్యం కొరకు పూజ్య గురూజీ అమృతానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో వేణుశ్యామ ఆధ్వర్యంలో నేడు(బుధవారం) సహస్ర చండీ హోమం నిర్వహించనున్నారు. స్థానిక వికెడివిఎస్ రాజు కళాశాల ప్రాంగణంలో మధ్యాహ్నం 3గంటల నుండి 108 హోమ కుండములలో 1008 మందికి పైగా భక్తులతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ హోమంలో అందరూ ఉచితంగా పాల్గొనవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

## రాజాపేటలో చందన్ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:
అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా 35 రోజుల నుండి రాజాపేటలో కొనసాగిన ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలపై మంగళవారం చందన్ కార్యక్రమం నిర్వహించారు. రామకృష్ణ సాయి మందిరంలో 35 రోజులుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న భక్తులు, ప్రజలు, దాతలు, సేవకులు పాల్గొని విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# స్పెషల్ ఆఫీసర్ పాలనలోకి గ్రామపంచాయతీలు..

**గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే**
**పాత బకాయిలు చెల్లింపు ఎట్లా**
**ఆందోళన చెందుతున్న సర్పంచులు**

*కారేపల్లి, జనవరి 23,, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీల సర్పంచుల పదవీకాలం ఈ నెల చివరి వరకు ముగియనుండడంతో పంచాయతీల పర్యవేక్షణ బాధ్యత స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి రానున్నట్లు తెలుస్తుంది సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలు కలువు పంచాయతీలలో పాలనను ఎవరు కొనసాగిస్తారు అనేక అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వం, పంచాయతీ రాజ్ అధికారులపై ఉన్నది. అయితే వచ్చే నెల 1వ తేదీతో ఇప్పుడు ఉన్న సర్పంచ్ల పదవికాలం ముగుస్తుంది, మరి మరికొన్ని రోజులు సర్పంచ్ల పదవికాలాన్ని కొనసాగిస్తారా లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారా... అయితే



ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహణ కష్టం అని భవిస్తున్నారు ఎన్నికల నిర్వహణకు కనీసం 3 నెలల సమయం కావలసి ఉండగా రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు. కానీ అంత సమయం లేకపోవడంతో ఈ సర్పంచ్ పదవి కాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారి పాలన పెడతారా అనేది స్పష్టం చేయడం లేదు ఇప్పటికే అనేక గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం పనులు పడకేశాయి. ఇకపోతే పదవీకాలం ముగిసిపోయే సర్పంచులు గతంలో పంచాయతీలకు సంబంధించి వివిధ అభివృద్ధి పూర్తిచేసిన అనేక పంచాయతీల సర్పంచులకు గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు చెల్లింపులు చేయవలసి ఉంది. పనులు పూర్తి చేసే క్రమంలో అనేకమంది సర్పంచులు అప్పులు చేసి పనులు పూర్తి చేసామని మా పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు కాగా అయితే ఎంపిడిఓతో పాటు గ్రామ కార్యదర్శికి ఇస్తారా లేక ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఇంజనీర్లకు ప్రత్యేక బాధ్యతలు ఇస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది అధికారిని ఇంచార్జిగా నియమించి వారికే చెక్ పవర్ ఇస్తారా అనే అంశం ఇంకా ఇంకా తేలాల్సి ఉంది, అయితే గతంలో 4,5 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని నియమించి గ్రామ కార్యదర్శికి చెక్ పవర్ ఇచ్చారు. ఈసారి కూడా గతం మాదిరిగానే చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హిందువునని గర్వించు - హిందువుగా జీవించు

**మండల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**వీహెచ్పీ జిల్లా ఉపాధ్యక్షులు జంగ**

*కారేపల్లి,జనవరి 23,, ప్రభాతవార్త :*

అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతలతో మొదలుకోని, బాల రాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట వరకు స్వతహాగా కార్యక్రమాలను విజయవంతం చేసిన సింగరేణి మండల అధికారులకు, రామ భక్తులకు, ప్రతి ఒక్కరికి విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు జంగ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట విజయవంతమైన సందర్భంగా మంగళావారం విలేకరులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ తలంబ్రాలను మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో పంపణీతో మొదలుకొని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగేంతవరకు ప్రతి ఒక్క హిందూ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంను విజయవంతం చేయడం హర్షణీయమని అన్నారు. స్వయంగా రాములోరే తమ గ్రామానికి వస్తున్నాడనే రీతిలో తలంబ్రాలను భాజా భజంత్రీల నడుమ తమ గ్రామంలోకి ఆహ్వానించడం ఎంతో సంతోషింపదగ్గ విషయమని అన్నారు. ప్రతి గ్రామంలో వీహెచ్పీ కార్యకర్తలు, శ్రీరాముని భక్తులు, మహిళలు డీజే చప్పుల నడుమ గ్రామంలోని ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహిస్తు నృత్యం చేస్తూ పండగ వాతావరణం తీసుకురావడం హిందువుల గొప్పతనం అని అన్నారు. ఎట్టకేలకు 500 ఏళ్ల నాటి ప్రతి హిందువుల కల నెరవేరిందని అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



మందిర నిర్మాణంలో మనము భాగస్వాములైనందుకు ఆనందం వ్యక్తపరుస్తూ ప్రతి హిందూ కుటుంబం రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండి, కలిసికట్టుగా హిందుత్వాన్ని చాటి చేప్పాలని అన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మానాన్న వందనం

*వైరా, జనవరి23, ప్రభాతవార్త:*

సామాజిక విలువలు దారుణంగా తయారవుతున్నాయని, ప్రస్తుత కాలంలో అమ్మానాన్నకు వందనం అని కార్యక్రమాన్ని తీసుకొని పిల్లలతో విద్యార్థులు నిల్వలను పెంచడం ద్వారా సమాజం చక్కని బాటలో పయనించడానికి మార్గదర్శకాలు అయినా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు అని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. వైరాలోని ప్రభుత్వ ఉననత పాఠశాలలో జరిగిన అమ్మానాన్నకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తల్లింద్రులకు అభినందనలు, విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. పాఠశాల



ప్రధానోపాధ్యాయులు జి.మాధవ్ అధ్యక్షుల జరిగిన కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేనిదే ఈ ప్రపంచం లేదని భవిష్యత్తులో వారికి అండగా ఉండాలని విద్యార్థులను కోరారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన దిగజాయ చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న కాలంలో జరిగే ప్రతి కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని కార్యక్రమంలో అధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై.మాధవరావు కోరారు. పాఠశాల ఉపాధ్యాయుడు దొడ్డా వరప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, భాస్కర్ రావు, మాధవరావు, రామకృష్ణ, రఫి, నర్సింహారావు, సీతారామారావు, ఉపాధ్యాయులు పద్మావతి, తులసి, నేలవేణి, అనిత దేవి, రోజు, మేరీ, కవిత, పాఠశాల సిబ్బంది, వంశీకృష్ణ, శ్రీదేవి, వాణి పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

*వైరా, జనవరి23, ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబునాయుడు తనయుడు తెలుగుదేశం పార్టీ యువగళం పాదయాత్ర సహాయకుడు అయిన నారా లోకేష్ పుట్టినరోజు వైరా మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వైరా మండల తెలుగుదేశం పార్టీ



మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు నాయకత్వం పార్టీ జన హృదయాల కూడగట్టిన దమ్మున్న నాయకుడు విద్యావంతులు సాహసీలి లక్షణాలు గల ఆణిముత్యం లాంటి నాయకుడు ఉన్నాడని, లోకేష్ ఇటువంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యనరకమంలో మండల అధ్యక్షులు సురేందర్, మేడరమెట్ల పూర్ణచంద్రరావు, పట్టణ అధ్యక్షులు మన్నంపల్లి ప్రదీప్, మధుసూదన్‌రావు, మద్దిన్ని రామారావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు స్రవంతి, లోకవరపు అయ్యప్ప, బోడేపూడి మురళి, మన్నం సాయి, కూరపాటి రమేష్, జాని, సంగీతం, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

*కారేపలి, జనవరి 23, ప్రభాతవార్త :*



ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా అని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమా శంకర్ అన్నారు మండల కేంద్రం కారేపల్లి లో మంగళవారం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా బిఆర్ఎస్ పాలన కొనసాగిందని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తాము ఇప్పుడు అధికారంలో లేకపోయినా అనునిత్యం ప్రజలలో మమేకమై తిరుగుతున్నామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు స్టడిమెటీరియల్ పంపిణీ



*సీరోలు,జనవరి23,ప్రభాతవార్త*

మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్ధిని విద్యార్థులకు గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ తన కూతురు జ్ఞాపకార్దం అందించిన స్టడిమెటీరియల్‌ను ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, తీన్మార్ మల్లన్నలు మంగళవారం పాఠశాల విద్యార్ధిని విద్యార్థులకు పంపిణీ చేశారు. వాటితో పాటు మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వ ఉపాద్యాయునిగా ఉంటూ సామాజిక సేవలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను కూడా అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అంబేద్కర్, పూలే స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఇస్లావత్ లచ్చిరాం, గ్రామ సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, కొప్పుల రమేష్, గ్రామస్థులు వెంకన్న, కృష్ణారెడ్డి, వేణు, మల్సూర్, మంగిలాల్, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజి ఆశయాలను కొనసాగించాలి



*మహబూబాబాద్‌రూరల్,జనవరి23,ప్రభాతవార్త*

మహబూబాబాదలో నేతాజి సుభాష్‌చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా జాతీయ పరామక్రమ దివాస్‌ను భగత్‌సింగ్ స్టడి సర్కిల్ ఘనంగా నిర్వహించింది. మంగళవారం నేతాజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ నేతాజి సుభాష్ చంద్రబోస్ తెలివైన, చురుకైన విద్యార్థి అని, సివిల్ సర్వీసెస్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాదించిన అపర మేధావి నేతాజి సుభాష్‌చంద్రభోస్ అని కొనియాడారు. నేటి యువత నేతాజి సుభాష్‌చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, ఉప్పలయ్య, తండ సదానందం, సైదులురెడ్డి, అశోక్, బావ్‌సింగ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో అప్ అండ్ డౌన్ ఉద్యోగులతో ప్రజల ఇబ్బందులు

**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు శాఖల ఉద్యోగులు ప్రతి దినం ఖమ్మం, సత్తుపల్లి, మధిర, కొత్తగూడెం తదితర ప్రాంతాల నుంచి కల్లూరులో ఉద్యోగం చేసేందుకు ఆలస్యంగా రావడంతో సేవలు ఆలస్యం అవడం వలన కల్లూరు పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కల్లూరు మేజర్ పంచాయితీ కార్యదర్శి వైరా నుంచి పంచాయితీ రాజ్ కార్యాలయంలో ప్రధాన అధికారి ఖమ్మం, కల్లూరులో వైద్యాధికారులు సిబ్బంది ఖమ్మం నుంచి ఐకెపి శ్రీ శక్తి భవనం నుంచి సేవలందిస్తున్న వారు ఖమ్మం ఇతర ప్రాంతాల నుంచి రైతు వేదికలలో పనిచేస్తున్న ఎఈఓలు వైరా, ఖమ్మం, సత్తుపల్లి ప్రాంతాల నుంచి, ఎంపిడిఓ కార్యాలయంలో పనిచేస్తున్న పెద్దలు ఖమ్మం నుంచి, విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పెద్దలు తల్లాడ నుంచి పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న



వారందరూ ఇతర మండలాల నుంచి తహశీల్దార్ కార్యాలయం నుంచి మరి కొందరు, మార్కెట్ కమిటి కార్యాలయంలో పనిచేస్తున్న మధిర నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు ఖమ్మం, ఇతర మండలాల నుంచి, గురుకులంలో పనిచేస్తున్న పెద్దలు మరియు సిబ్బంది ఇతర మండలాల నుంచి నీటి పారుదల శాఖలో పనిచేస్తున్న అధికారులు ఖమ్మం నుంచి ఎస్టీ ఆశ్రమ వసతి గృహంలో ఉపాధ్యాయులు ఇతర జిల్లాల నుంచి ఆర్డిఓ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రధాన అధికారి సత్తుపల్లి ఉద్యోగులు ఖమ్మం నుంచి, ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా, ఉద్యోగం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉద్యోగులు ఖమ్మం, సత్తుపల్లి నుంచి రోజువారీగా వస్తూ పోతూ అప్ అండ్ డౌన్ చేసేవారు అంతంత మాత్రం చేయడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజనల్ అధికారుల పరిమితి అయ్యారు. కల్లూరు బిసి డివిజనల్ అధికారి వైరా, కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి ఖమ్మం నుంచి మరికొందరు అధికారులు ఉదయం గం. 10.30 నుంచి గం. 1.00 వరకు వెళుతున్నారు. అదే విధంగా విద్యాశాఖలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇతర మండలాల నుంచి వస్తూ సమయపాలనలో విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకునే వారే కరువయ్యారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారిపై కక్షపూరితమైన చర్యలు తీసుకుంటున్నారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే సమీక్షలు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాలు అరికట్టి ప్రమాదాలు కాపాడుదాం : బ్రేక్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్య



**సత్తుపల్లి,జనవరి 23,ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలను అరికట్టి విలువైన ప్రాణాలను కాపాడుకుందామని సత్తుపల్లి బ్రేక్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య కోరారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో గ్యారేజీలో మంగళవారం రవాణాశాఖ మరియు రోడ్డు రవాణా సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసో త్సవాలు (జనవరి 15- ఫిబ్రవరి 14) కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాల్గొని ఆయన ప్రసంగించారు. రోడ్డు మీద నడిచేపటుప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెంట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, బయలు దేరే ముందు క్షేమంగా గమ్యం చేరుదామనే నినాదాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని పుల్లయ్య కోరారు. సీటు బెల్టు తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ మానాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని, ప్రమాదాలు ఏ రూపంలోనైనా సంభవించే అవకాశం ఉన్నందు అప్రమత్తంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల భారీ పడకుండా మనల్ని మనం రక్షించుకోవాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని, భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. అనంతరం ఆర్టీసీ డిపోలో బ్రేక్ ఇన్స్‌పెక్టర్ పుల్లయ్య మొక్కలు నాటారు. కార్యక్రమమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, టి.ఐ విడి. రెడ్డి, కాంతారావు, ఏడిఇసీలు జె. వెంకటయ్య, తిరుపతయ్య, హుద్దూస్, డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న శ్రీరామ నామ పారాయణం

### - సుమారు ఆరు వేల మందికి అన్నదానం

### - 200 బైక్‌లతో ర్యాలీ..

**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త**

కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో హనుమాన్ ఛాలీసా, శ్రీరామ నామ స్మరణ తదితర కార్యక్రమాలు పెనుబల్లి మండలం లంకపల్లి భక్త బృందం రామాయణ పారాయణం చేస్తూ, భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరు పురవీధుల్లో సుమారు కిలో మీటర్ మేరా మైక్‌లు ఏర్పాటు చేసి, సుమారు 200 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠను తిలకించుందుకై భక్తుల కొరకు పెద్ద ఎల్‌ఈడిని ఏర్పాటు చేసి, సుమారు ఆరు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నాయకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సోమవారం రాత్రి ఐదు వేల దీపాలతో వెలిగించారు. ఈ సందర్భంగా రామనామం జపిస్తూ పురవీధుల్లో తిరిగారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు సౌమిత్రి

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త**

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధనకు తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాధిఖ్ అలీ పంపిణీ చేశారు. పదిలో 10/10 మార్కులు సాధించినట్లైతే రూ. 25 వేలు పారితోషకంను ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన్ను పాఠశాల హెచ్‌ఎం నివేదిత, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు.

## పినపాకలో అసైన్డ్ భూమిని పరిశీలించిన ఆర్డిఓ




**తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పినపాక గ్రామంలో లబ్దిదారులకిచ్చే అసైన్డ్ భూమిని కల్లూరు ఆర్డిఓ ఏ. అశోక్ చక్రవర్తి సందర్శించారు. గతంలో 24 ఎకరాల 4 కుంటల భూమిని 36 మంది లబ్దిదారులకిచ్చేందుకు అప్పట్లో అధికారులు సర్వే చేయగా ఉన్నతాధికారులు ఆరోపణలు రావడంతో నిలిపివేశారు. ఆర్డిఓ ఈ సందర్భంగా తహశీల్దార్ వి. రవికుమార్, సర్వేయర్ అశోక్, గిర్దావర్ ఎం. భాస్కర్‌తో కలిసి మంగళవారం స్థలాన్ని పరిశీలించి, అక్కడి లబ్దిదారులతో మాట్లాడారు.



రామాచార్యులు, స్థానాచార్యులు చక్రవర్తుల రామానుజాచారి స్వామి, మేనేజర్ ఎస్‌విడి. ప్రసాద్, ఎన్. ధీరజ్‌కుమార్, మండల నాయకులు, మహిళలు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అర్హులైన పట్టభద్రులు దరఖాస్తులు చేసుకోండి

### - తహశీల్దార్ రవికుమార్

**తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త**



ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓట్లకు మండలంలో అర్హులైన పట్టభద్రులందరు దరఖాస్తులు చేసుకోవాలని తల్లాడ తహశీల్దార్ వి. రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 1, 2020 సంవత్సరానికి ముందు డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరు ఓటుకు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ ఈ సారి కొత్తగా ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. స్థానికంగా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికేట్, ఫొటో జతచేసి ఆన్‌లైన్ లేదా తహశీల్దార్ కార్యాలయంలో అందించాలని సూచించారు. ఫిబ్రవరి 6వ తేదీ చివరి తేది అని, ఈలోగా ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 2700 మంది పట్టభద్రులు ఉంటారని వెల్లడించారు. తల్లాడ మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈలోగా ఆన్‌లైన్ నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మార్క్సిస్ట్ పార్టీ కేలండర్లను ఆవిష్కరణ



**పెనుబల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల సిపిఎం మండల కార్యాలయంలో మంగళవారం కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల నేత సమావేశంలో మహనీయుల చిత్రాలతో ముద్రించిన 2024 నూతన సంవత్సర కేలండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ ఉద్యమం నిర్మించి పోరు పోసిన మహోన్నత వ్యక్తి, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య - లీలావతి దంపతులను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నల్లమల అరుణ్ ప్రతాప్, టి. రాజేశ్వరరావు, చలమాల నరసింహారావు, కంటే సత్యం, ఎం. నాగమణి, గుడిమెట్ల బాబు, పి. రాజారావు, టి. చిరంజీవి, కె. కొర్రయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల తనిఖీలపై సమీక్ష



**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త**

గ్రామాల్లో పది రోజుల పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు రికార్డులు తనిఖీ క్షేత్రస్థాయి కూలీలతో చర్చించడం లాంటి పనులను గ్రామాల్లో తనిఖీ చేయడం కోసం ఉపాధి హామీ తనిఖీల బృందం 31 గ్రామ పంచాయితీలలో ఆయా గ్రామపంచాయితీ కార్యాలయంలో ఊరుకో మూడు రోజులు ఉండి గ్రామ స్థాయి తనిఖీలు నిర్వహించి, పది రోజుల తరువాత మండల స్థాయి ప్రజా వేదిక తనిఖీ ఉంటుందని ఎంపిడిఓ తెలిపారు. తనిఖీలో బృందంకు స్థానికంగా ఉన్న ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యదర్శులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. 2021 నుంచి 2023 వరకు రూ. 8 కోట్ల పనులకు పూర్తి స్థాయిలో తనిఖీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ హేమమాలిని, జేఈ పుల్లారావు, ఎన్‌ఆర్పి నాగరాజులతో పాటు డిఆర్‌పిలు, గ్రామ స్థాయి సామాజిక తనిఖీల కార్యకర్తలు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అనంతరం పరిచయ వేదిక జరిగింది.

# పశువుల పెంపకందారులు యాజమన్య పద్ధతులను పాటించాలి



**నేలకొండపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**
పాడి పశువుల పెంపకందారులు యాజమన్య పద్ధతులను పాటించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా కార్యనిర్వాహణాధికారి కే.కిశోర్ వెల్లడించారు. మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా, రాజేశ్వరపురం పశుసంవర్ధక వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం బోదులబండ గ్రామం నందు నిర్వహించిన గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంను బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత ప్రారంభించారు. పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి కే.కిశోర్, నేలకొండపల్లి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి.శ్రీనివాసరావు పశువుల పెంపకందారులకు పశుపోషణ పట్ల పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 72 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు చేసారు. ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అలాగే, 46 లేగదూడలకు నట్టల మందు త్రాగించారు. 15 పశువులకు సాధారణ వైద్య చికిత్సలు చేసారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి, ముదిగొండ పశువైద్యశాల డాక్టర్ అశోక్ పశువులకు వైద్య చికిత్సలు చేసారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పశువైద్య, పశుసంవర్ధక యూనివర్సిటీకి చెందిన ఆరుగురు ట్రైనీ డాక్టర్లు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జే.శంకరయ్య, గోపాలమిత్రులు తాజ్‌పాషా, పాండురంగయ్య, నాగరాజు, నరేష్, డాక్టర్ హరీష్, వీఎల్‌వో విశాలాక్షి, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, రైతులు గడ్డం నాగేందరరావు, రాయపాటి శ్రీను, అనంతు శ్రీనివాసరావు, గడుపూడి పకీరయ్య, ఆళ్ళ వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ



**కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం, జాస్తిపల్లి గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను సంబంధిత యాప్ ద్వారా ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ పలు సూచనలు చేశారు. పీఓఎస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలని, రైతులు ఎరువులు కొనుగోలు చేసేందుకు ఫెరిలైజర్ దుకాణాల వద్దకు ఆధార్ కార్డు తీసుకుని వెళ్లాలని కోరారు. రైతుల వివరాలను నమోదు చేయాలని, రైతు కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన రశీదు ఇవ్వాలన్నారు. అదే విధంగా పీఓఎస్ మిషిన్ స్టాక్స్, స్టాక్ రిజిస్టర్, రశీదు బుక్, గోదాం లో ఎరువుల నిల్వలు ఒకే విధంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఓ బి.తారాదేవి, ఏఈవో లు మున్నీ, ఉషా, ప్రతిభ, దుకాణ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆకు కూరలు తినండి ఆరోగ్యంగా ఉండండి



**కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**
దృష్టిలోపం నివారణకు పిల్లలందరూ ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్లు ఎక్కువగా తీసుకోవాలని కామేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆప్తాల్మిక్ ఆఫీసర్ దూదం మహేందర్ బాబు కోరారు. కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలను మంగళవారం నిర్వహించారు. దృష్టిలోపం గల విద్యార్థులకు దృష్టిని మెరుగుపరుచుకొనడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్.నాగిరెడ్డి, జె.దేవా సింగ్, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మాంస విక్రయాలు నిలిపివేత

**మరిపెడ, జనవరి23, (ప్రభాతవార్త)**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26న మున్సిపల్ కేంద్రంలో మాంస విక్రయాలు నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున మాంసము, చికెన్, చేపల విక్రయాలు నిలుపుదల చేస్తున్నామన్నారు. ఈ నిబంధనలను వ్యాపారస్తులు కచ్చితంగా పాటించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**
కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ డి.రాణి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ సేవలు ఈనాటి యువతీ యువకులకు ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో మీ భవితవ్యాన్ని తీర్చిదిద్దుకోవాలని కోరారు. సుభాష్ చంద్రబోస్ సేవలను కొనియాడుతూ విద్యార్థులకు హితబోధించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పివో కే.వినోద్ బాబు, అధ్యాపకులు కె.రేవతి లక్ష్మీ, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, డాక్టర్ ఎస్ కే అక్బర్ పాషా, ఎం.లాలయ్య, ఎండి రషీద్, ఎల్.రాజేశ్వరి, ఎస్‌కె కౌసర్ సుల్తానా, లైబ్రేరియన్ ఎం.గోపాలకృష్ణ, యుడిసి ఎల్.రామదాస్, పి.వెంకటరత్నం, వై.శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు

**కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**



దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళితుల సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని దళిత ఐక్యవేదికజిల్లా నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు, దొడ్డిగర్ల సుందరం అన్నారు. హక్కుల పరిరక్షణకు పాటుపడతాం అన్నారు. కామేపల్లి మండల దళిత ఐక్యవేదిక సమావేశం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మానుకొండ ఆనందరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. మాల, మాదిగ కులస్తులం ఐక్యంగా సంఘటితంగా నిజాయితీతో నిబద్ధతతో క్రమశిక్షణతో రాజకీయంగా అభివృద్ధి పొందుటకు సమస్యలను సాధించుకొనుటకు మండలంలోని అన్ని గ్రామాలలో కుల పెద్దలను రాజకీయ అవగాహన కలిగిన వ్యక్తులను కలిసి ఐక్యవేదిక ఉపయోగాలపై అవగాహన కల్పించి ఐక్య వేదికను బలోపేతం చేయుటకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు పాలె నాగేశ్వరావు, ఆదూరి ప్రసాద్, గోపి సత్యనారాయణ, బొందల వెంకట్, పూదూరి రామారావు, కొరివి ఇస్సాకు, రెంటాల వెంకన్న, పాస్టర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.




## రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ మృతి



**నేలకొండపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**
రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు పగిడిపత్తి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని హస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మంగళవారం చెరువుమాధారం లోని మృతుడు పగిడిపత్తి శ్రీనివాస్ మృతదేహంను పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి సందర్శించి భౌతికాయం పై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుడు పగిడిపత్తి శ్రీనివాస్ అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ అంతిమ యాత్రలో చెరువుమాధారం, రాజారామ్‌పేట, మంగాపురంతండా తదితర గ్రామాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కన్నీటితో విలపించారు. పగిడిపత్తి శ్రీనివాస్ మృతితో చెరువుమాధారం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ అంతిమ యాత్రలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల టిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలు రవి, లింగం యలమంద, చెరువుమాధారం గ్రామ ప్రముఖులు కనమర్లపూడి రాము, తుమ్మ ధనమూర్తి, అమరగాని యల్లయ్య, మస్తాన్, తిరమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాగరాజును అభినందించిన అధ్యాపక బృందం



**నేలకొండపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):**
నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి కోనేటి నాగరాజు ఎన్ఎస్ఎస్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కు ఎంపికై, ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వరకు హైదరాబాద్ లోని ఎన్ఎస్ఎస్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో పాల్గొన్నారు. దీంతో మంగళవారం విద్యార్థి కోనేటి నాగరాజును నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధాపకులు పుష్పగుచ్ఛం అందచేసి అభినందించారు.

## మార్కెట్ ధరకే మిర్చి కొనుగోలు చేయాలి

**ముదిగొండ, జనవరి 23, (ప్రభాతవార్త):**
చెంగ్‌వాంగ్ బయో మిర్చి అయిల్ మిల్‌లో లోకల్ రైతుల దగ్గర మిర్చి మార్కెట్ ధరకి కొనాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కంపెనీ జనరల్ మేనేజర్ రమేష్‌కి మంగళవారం వినతిపత్రం ఇచ్చిన తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా నాయకులు రాయల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్‌రావు, అధ్యక్షులు కందుల భాస్కర్‌రావు, నాయకులు మర్లపాటి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పొనుకుల వీరశేఖర్, బత్తిని రామారావు, పుచ్చకాయల రమేష్, కందుల వెంకటేశ్వర్లు, తోటకూరి సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించే వారికి ప్రత్యేక గుర్తింపు





**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, జనవరి 23 – ప్రభాతవార్త:

క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించే ప్రతీ ఒక్కరికీ పోలీస్‌శాఖలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. హేమచంద్రాపురంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా సాయుధ బలగాల చేత గౌరవ వందనం స్వీకరించారు. 5వ ప్లాటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్‌కు ప్లాటూన్ కమాండర్‌గా ఆర్ఐ రవి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయుతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని అన్నారు. 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోలీస్‌శాఖలో కాలానుగుణాన్ని అనుసరిస్తున్న శిక్షణను పొందాలని సూచించారు. పోలీస్‌శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటీవో సుధాకర్, హోం గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తుమ్మలను కలిసిన కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని 106(1)(2) రద్దు చేసి మోటార్ రంగ కార్మికులను ఆదుకోవాలని కేంద్ర కార్మిక సంఘాలు ఐఎన్‌టీయూసీ, సీఐటీయు, ఏఐటీయుసీ, ఐఎఫ్‌టీయు, టీఎంటీడీయు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు స్థానిక క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టం మూలంగా లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని అన్నారు. ఒకవేళ డ్రైవర్‌కు శిక్ష పడితే కుటుంబానికి దూరం కావాల్సిన వస్తుందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. 10 సంవత్సరాలు జైలు శిక్ష, 7 లక్షల జరిమానా కట్టే పరిస్థితి ఉంటే డ్రైవర్‌గా ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. డ్రైవర్ల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని ఈ చట్టం రద్దుకు కృషి చేయాలని కోరారు. డ్రైవర్లు అందరికీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.విప్లవ కుమార్, సీఐటీయు మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఏఐటీయుసీ ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీను, ఐఎఫ్‌టీయు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, టీఎంటీడీయు జిల్లా అధ్యక్షులు పేరుగు బిక్షం, సంఘాల నాయకులు తోట సైదులు, నాగేశ్వరరావు, మురళీ, గయాజ్ పాషా, కొయ్యల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, అక్కి నాగరాజు, ఖాసిం, కమలాకర్ రెడ్డి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా సంబురాలు

**-బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దేవకీ వాసుదేవరావు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి దేవకీ వాసుదేవరావు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన గల్లా సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అయోధ్యలో బాల రాముని ప్రతిష్టను ప్రపంచంలోని భారతీయులు, హిందువులంతా సంబరాలు జరుపుకున్నారని అన్నారు. అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన సమయంలో అంతా కంట నీరు పెట్టుకున్నారు. ఎన్నో ఏళ్ల కేవలం టెంటులో ఉన్న బాల రాముడు బీజేపీ కృషితో మందిరానికి వెళ్లారని, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌ను భద్రాచలం రాముల కళ్యాణం చేయలేదని విమర్శించేశారు. మరి నిన్న జరిగిన అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కనీసం రాష్ట్రంలో సెలవు కూడా ప్రకటించలేదని, జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా ఖమ్మం నుండి సూర్యాపేట నాలుగు లైన్స్ నిర్మాణం 2,378.24 కోట్లు సుమారు 58.626 కిమీ పూర్తి చేశారు. ఖమ్మం-దేవర పల్లె సెక్షన్‌లో సోమవారం, చింతగూడెం గ్రామాల మీదుగా తల్లంపాడు నుండి రేపల్లె వరకు 2,770.85 కోట్లు 105 కి.మీ కేటాయించడం జరిగిందన్నారు. అమృత్ పథకం ద్వారా ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధి కొరకు 105 కోట్లు విడుదల చేయడం జరిగిందని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఖమ్మం జిల్లాకి 5,441 గృహాలు మంజూరి చెయ్యడం జరిగింది. ఉపాధిహామీ పథకం 2,80,144 పనుల కోసం రూ.1228.43 కోట్లు విడుదల చేసి పూర్తి చేయడం జరిగిందని, ప్రధాన మంత్రి సౌభాగ్య యోజన ఖమ్మం జిల్లాలో 40,790 గృహాలకు కొత్త విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని, ఖేలో ఇండియా పథకంలో భాగంగా యువతను ప్రోత్సాహించి క్రీడా రంగాలలో ముందుకు తీసుకెళ్ళేవిధంగా నిధులు కేటాయించడం జరిగిందని, విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల వృత్తులు అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరిగిందని, దేవాలయాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికి కేంద్ర ప్రభుత్వం దేవాలయాలకు నిధులు కేటాయిస్తుందని, గతంలో ఎన్నికలు వస్తే బీజేపీకి అయోధ్య రామ మందిరం గుర్తుకు వస్తుందని వారని, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి బీజేపీకి ప్రారంభోత్సవం గుర్తుకు వస్తుందా అంటూ విమర్శిస్తున్నారని, మీ వంటి వాటికి సమాధానం చెప్పడం చెవిటి వాడి చెవులలో శంకం ఊడినట్లే అవుతుందన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేసిందని కాంగ్రెస్ వాళ్ళు ప్రశ్నిస్తున్నారని, ఖమ్మం నుండి హైదరాబాద్‌కు కేవలం రెండు గంటల్లోనే ప్రయాణిస్తున్నారని, కారణం బీజేపీ అని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ సెంట్రల్ లైటింగ్, రోడ్లు రాష్ట్ర ప్రభుత్వం వేపించినట్లుగా మాట్లాడుతున్నారని, వాటికి నిధులు కేటాయించింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని గుర్తించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి, జిల్లాకు అడిగిన దానికంటే ఎక్కువగా నిధులు ఇచ్చిందని, కానీ ఇక్కడ గత ప్రభుత్వం కనీసం నరేంద్ర మోడీ ఫోటో కూడా పెట్టలేదన్నారు. అదే కాకుండా కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం కరోనా వచ్చిన నుండి 5 ఏళ్ల వరకు ఉచితంగా పంపిణీ చేస్తుందని, బుగ్గపాడు ఇండస్ట్రియల్ జోన్‌కి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 100 కోట్లు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కింద ఇవ్వడం జరిగిందని, ఎన్ఎస్ఎంఈకి 10 కోట్లు ఇవ్వడం జరిగిందని, ఎన్ఎస్ఎంఈ 150 ఎకరాల్లో ప్లాటింగ్ చేసిన ఇంతవరకు అక్కడికి తయారీ సంస్థలు ముందుకు రాకపోవడం శోచనీయమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు దృష్టి పెట్టి ఇక్కడకు పరిశ్రమలు వచ్చేలా చేస్తే ఈ జిల్లాలో ఉపాధి పెరిగే అవకాశం ఉందని, ఖమ్మంలో 50 ఏళ్ల క్రితం పెట్టిన ఇండస్ట్రీలిస్ట్, 50 యేళ్ళ గడిచిన దాని అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదని, ఖమ్మం నగరంలో కబ్జాలు బీఆర్ఎస్ నాయకుడు పగడాల నాగరాజు ఉన్నాడో ప్రభుత్వ భూములు ఏ విధంగా కబ్జా చేశాడో వాటిని ప్రభుత్వం ఏ విధంగా లాక్కుంది మనం చూశామని, ఇటువంటి పగడాలు, ముత్యాలు ఖమ్మం నగరంలో అనేకమంది కబ్జాలు చేసి దర్జాగా ఉన్నారని, మొన్నటి వరకు అదే పార్టీలో ఉన్న కొందరు నాయకులకు పార్టీ కండువా మార్చే వరకు కబ్జాలు కనపడలేదని, ఇక్కడ మంత్రిగా ఉన్న వ్యక్తి పార్టీ మారడంతో కబ్జాదారులపై చర్యలు తీసుకుంటుంటే ప్రజలు కక్ష్యపూరిత చర్యలుగా భావిస్తున్నారని అన్నారు. ఖమ్మం ఐటీ హబ్‌కు గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పుకుంటూ ప్రారంభించారని, నేడు ఐటీ హబ్‌లో పనిచేసే వారి సంఖ్య కేవలం 300 మాత్రమే అని, రెండవ ఫేజ్ ఐటీ హబ్ నిర్మిస్తామని గత ప్రభుత్వం గుంతలు తవ్వి వదిలితే అక్కడ నిర్మాణాలు దేవుడెరుగు గుంతల్లోకి నీరు వచ్చి చేరుతోందని, రెండవ ఫేజ్ ఐటీ హబ్ నిర్మాణం కోసం పక్కనే ఉన్న రైతు బజార్‌ను కలపాలని చిన్న సన్న కారు రైతులను అక్కడి నుండి ఖాళీ చెప్పించారు. ఐటీ ఇండస్ట్రీని అభివృద్ధి చేయాల్సిన అవసరం స్థానిక మంత్రిపై ఉందని అన్నారు.

## కేంద్రీయ వ్యవసాయ పద్దతిలో అధిక దిగబడులు

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించి రైతులతో మాట్లాడిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం సేంద్రియ వ్యవసాయ పద్దతిలో పంటలు సాగు చేయడం వలన అధిక దిగుబడులు వస్తాయని, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ రైతులకు సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని సింగవరం గ్రామంలో పీవో మంగళవారం పర్యటించి రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ .. సింగవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో రైతులతో మాట్లాడుతూ .. రైతులు పండిస్తున్న పంటల వివరాలు, దిగుబడి వివరాలను, నీటి సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పరంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఆయన కరెంటు ద్వారా నీటి సదుపాయం గురించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విని విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి సమస్యల పరిష్కారం దిశగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మునగా, లెమన్ గ్రాస్ వంటి పంటలు సాగు చేయుటకు రైతులు ముందుకు వస్తే ఐటిడిఏ ద్వారా రైతులకు ఆర్థిక పరమైన ప్రోత్సాహం ఉంటుందని, రైతులకు తెలిపారు. సమావేశం అనంతరం సింగవరం, ఎన్.లక్ష్మీపురం గ్రామాల మధ్య వరదల్లో కొట్టుకుపోయిన పెద్దవాగుపై నిర్మించిన కాజ్వేను ఆయన పరిశీలించారు. ద్విచక్రవాహనంపై వెళ్ళి కాజ్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అగ్రికల్చర్ ఏపీవో ఉదయ్‌భాస్కర్, విద్యుత్ శాఖ ఏఈ, సింగవరం గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.